నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 7, సెప్టెంబర్ 2024 16 పేజీలు



## కేంద్ర మంత్రులకు స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రులు



మోతె,6సెప్టెంబర్,ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా పాలేరులో వరద నష్టంపై పరిశీలించేందుకు హెలీకాప్టర్‌లో వచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌లకు మండల పరిధిలోని మామిళ్లగూడెం టోల్ ప్లాజావద్ద రాష్ట్ర డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వాగతం పలికారు. వీరితో పాటు సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్, తహసీల్దార్ సంఘమిత్ర, ఎంపిడివో ఆంజనేయులు,ఆర్ఐలు , సిబ్బంది, తదితరులు ఉన్నారు

## నాగార్జునసాగర్‌కు భారీగా వరద నీరు

2లో...



నాగార్జునసాగర్ 06 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ కొత్త వంతెనపై సాయంత్రం ఏర్పడిన ఇంద్రధనుస్సు చూపరులను కనువిందు చేసింది. ఒకవైపు మేఘావృతం మరోవైపు ఎండ, మరోవైపు చిన్నగా చినుకులు కురుస్తున్న సందర్భంలో మెల్లగా నాగార్జునసాగర్‌లో ఇంద్రధనుస్సు వెల్లువిరిచింది. ఈ దృశ్యాన్ని చూడటానికి రెండు కళ్లు చాలవంటూ ప్రకృతి ప్రేమికులు తమ చరవాణిలో ఈ అద్భుత దృశ్యాన్ని బంధించారు.

## నవరాత్రి ఉత్సవాలకు గణనాథులు సిద్ధం

2 లో..



**మొదలైన వినాయక చవితి సందడి**

సూర్యాపేట సెప్టెంబర్ 06, ప్రభాతవార్త: అగజానన పద్మార్కం.. గజానన మహర్నిషం.. అనేకదంతం భక్తనాం.. ఏకదంత ముపాస్మహే.. అంటూ ప్రార్థనతో తొలిపూజలు అందుకునే దైవం విఘ్న వినాయకుడి వినాయక చవితి వేడుకలకు సర్వం సిద్దం అయింది. అత్యంత భక్తి శ్రద్దల మధ్య సాంప్రదాయ రీతిలో నవరాత్రి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా శనివారం జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. జిల్లా కేంద్రమైన వివిధ ప్రాంతాల్లో విగ్రహల కొనుగోళ్లు, పూజా సామాగ్రితో సందడిగా మారింది. వినాయక ప్రతిమలను కొనుగోలు చేసేందుకు దుకాణాల వద్ద జనసందోహం కనిపించింది. చిన్నా పెద్ద తేడా లేకుండ గణపతి బప్పా మోరియా... జైబోలో గణేష్ మహరాజ్‌కి అంటూ వినాయక విగ్రహలను మండపాలకు తరలించారు. నగరం, పట్టణం, పల్లెలు అనే తేడా లేకుండ వాడవాడల్లో అందంగా అలంకరించిన ప్రత్యేక మండపాలు వెలిశాయి.

## అస్తమించిన ఉద్యమ కెరటం 'జిట్టా'



- మృత్యువుతో పోరాడి విడిచిన తుది శ్వాస
- శోకసముద్రంలో భువనగిరి జిల్లా
- అభిమానుల నడుమ అంత్యక్రియలు

భువనగిరి ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ కెరటం, భువనగిరి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించి, విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని స్వరాష్ట్ర సాధన కోసం తనదైన శైలిలో పోరాటం సాగించిన జిట్టా బాలకృష్ణారెడ్డి నింగికెగిశారు. గత కొన్ని రోజులుగా ఆయన బ్రెయిన్ ఇన్స్ పెక్షన్‌తో సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. 2లో...

## బెట్టింగుల మోజులో యువత

నల్లగొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: క్రికెట్ యువతలో ఈ ఆట అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ ఇదొక క్రేజ్, నిన్నా మొన్నటి వరకు కేవలం ఆడుకోవడానికే పరిమితమైన ఈ ఆట ఇప్పుడు బెట్టింగులకు కేంద్రంగా మారింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)పోటీలు ప్రారంభం కావడంతో నల్లగొండ జిల్లాలో బెట్టింగులు జోరందుకున్నాయి.

- జిల్లాలో జోరుగా ఐపీఎల్ బెట్టింగ్
- ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా పందాలు
- రూ.లక్షలు పొగొట్టుకున్న యువత
- అప్పుల పాలై చివరకు ఆత్మహత్యలు



2 లో..

# అస్తమించిన ఉద్యమ కెరటం 'జిట్టా'





మొదటి పేజి తరువాయి...

అనారోగ్యంతో నెలరోజుల క్రితం సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో చేరిన జిట్టా.. నెలరోజులుగా మృత్యువుతో పోరాడి ఓడిన జిట్టా బాలకృష్ణ రెడ్డి, శుక్రవారం చనిపోవడంతో తెలంగాణ ఉద్యమకారులు శోకసముద్రంలో మునిగిపోయారు. భువనగిరి శివారులోని తన ఫామ్ హౌస్ వద్ద అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. జిట్టా మరణ వార్త అనుచరులు, అభిమానులు శోక సంద్రంలో కన్నీరు మున్నీరుగా విలపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌తో కలిసి ఉద్యమంలో పాల్గొన్న జిట్టా బాలకృష్ణ రెడ్డి... ఉద్యమంలో మంచి పేరు తెచ్చుకున్నారు. జిట్టా రాజకీయాలు కలిసి రాకపోవడంతో కొంత మనోవేదనకు గురయ్యారు. నాలుగైదు సార్లు భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో జిట్టా బాలకృష్ణారెడ్డి పని చేశారు. ఇదిలా ఉండగా.. జిట్టా బాలకృష్ణారెడ్డి వార్త తెలుసుకుని భువనగిరి, ఆలేరు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు ఆవేదనకు లోనయ్యారు. తెలంగాణ ఉద్యమం మొదలైన నాటి నుంచి భువనగిరి కోటకు లైట్లు వేయడం, భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం, అన్ని గ్రామాల్లో యువతను తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం పోరాటంలో ఉత్సాహపరచడం, గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం, సాగు, తాగునీటి కాలువల కోసం అనేక ఉద్యమ పోరాటాలు చేశారు. కాగా ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన ఘనత. తెలంగాణ ఉద్యమకారుడిగా జిట్టా బాలకృష్ణారెడ్డికి మంచి పేరు ఉంది. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉండి ఉద్యమంలో కీలకంగా పని చేశారు. అయితే 2009లో పొత్తులో భాగంగా భువనగిరి టికెట్‌ను టీడీపీకీ కేటాయించారు. దీంతో ఆ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన జిట్టా రెండో స్థానంలో నిలిచారు. తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన జిట్టా వైఎస్సార్ మరణంతో ఆ పార్టీకి సైతం రాజీనామా చేశారు. 2014లో భువనగిరి అసెంబ్లీకి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. వైఎస్ఆర్సీపీలో కొంతకాలం పనిచేసిన జిట్టా.. యువ తెలంగాణ పార్టీని స్థాపించారు. 2018లో బీజేపీ బలపరిచిన అభ్యర్థిగా భువనగిరి నుంచి పోటీ చేసినప్పటికీ గెలుపు అందుకోలేకపోయారు. 2022లో బీజేపీలో చేరి పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెల్‌లో చేరారు. అక్కడి నుంచి జిట్టా బాలకృష్ణారెడ్డి మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో 2023 అక్టోబర్ 20న బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో సైతం ఆయన భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి తరపున ప్రచారంలో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం జరిగిన అంత్యక్రియల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు,గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అంత్య క్రియలల్లో జిట్టా బాలకృష్ణ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని పాడే మోసారు. పార్టీల తారతమ్యం లేకుండా ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులతో పాటు కవులు, కళాకారులు, రచయితలు, తెలంగాణ ఉద్యమ రథసారథులతో పాటు జిల్లా నలుమూలల నుంచి తండోపతండాలుగా ప్రజలు తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు.





# బెట్టింగుల మోజులో యువత

మొదటి పేజి తరువాయి...

**నల్లగొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** క్రికెట్ యువతలో ఈ ఆట అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ ఇదొక క్రేజ్, నిన్నా మొన్నటి వరకు కేవలం ఆడుకోవడానికే పరిమితమైన ఈ ఆట ఇప్పుడు బెట్టింగులకు కేంద్రంగా మారింది. ఇండియన్ ప్రీమియర్ లీగ(ఐపీఎల్)పోటీలు ప్రారంభం కావడంతో నల్లగొండ జిల్లాలో బెటి ంగులు జోరందుకున్నాయి. యువతోపాటు నడి వయస్సు వారు సైతం బెట్టింగులకు అలవాటు పడుతున్నారు. అన్‌లైన్ పాటు నేరుగా రూ.వేలల్లో బెట్ి ంగులు వేస్తున్నారు. బెట్టింగుల మాయలో పడి యువత వ్యసనపరులుగా మారుతున్నారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే దురాశతో అప్పులు చేసి మరీ రూ.వేలల్లో డబ్బులు పెడుతూ ఆర్ధికంగా నష్టపోతున్నారు. బెట్టింగుల మూలంగా వచ్చే దానికంటే పోయేది ఎక్కువ ఉండటంలో అప్పుల పాలు అవుతునా న్నరు. ఇంట్లో తెలియకుండా తెలిసిన వాళ్ల దగ్గర అప్పులు చేసి చివరకు నష్టం రావడంతో ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డ సందర్భాలు గతంలో చాలా ఉన్నాయి.

**గ్రూపులుగా ఏర్పడి...** నల్లగొండ జిల్లాలో బెట్టింగులతో పాటు ఆన్‌లైన్ బెట్టింగులు కూడా జోరుగా నడుస్తున్నాయి. గతంలో హైదరాబాద్ వంటి నగరాల్లోనే ఈ తరహా బెట్ి ంగుల సంస్కృతి ఉండగా ప్రస్తుతం జిల్లాతో పాటు మండల కేంద్రాలు, గ్రావలు సైతం పాకింది. యువత, నిరుద్యోగులంతా గ్రూపులుగా ఏర్పడి బెట్టింగ్ వేస్తునా న్నరు. క్రికెట్ మ్యా చ్ ప్రారంభానికి ముందే ఓ చోట సమావేశమై బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఒక్కో మ్యాచ్ రూ.1000 నుంచి రూ.50వేల వరకు బెట్టింగ్ కాస్తున్నట్లు సమాచారం, మ్యాచ్ టాస్ వేసినప్పటి నుంచి చివరి బాల్ వరకు బెట్టింగ్ తంతు నడుస్తుంది. ఒక్కో బాల్, ఒక్కో ఓవర్, ఏ ఆటగాడు ఎన్ని పరుగులు చేస్తాడన్న దానిపై కూడా బెట్టింగ్‌లు నడుస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండల కేంద్రాల్లో యువత, నిరుదో ్యగులు ఒక చోట చేరి ఈ తంతు నడిపిస్తున్నారని సమాచారం.

**ఇండ్లలో తెలియకుండా అప్పులు, అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు...** బెట్టింగులకు బానిసైన యువత ఇంట్లో తెలియకుండానే రూ.లక్షలల్లో అప్పులు చేస్తున్నారు. తెలిసిన వారు, తెలియని వారంటూ తేడా లేకుండా అందరి వద్దా అప్పులు ఎక్కువై అప్పులు ఇచ్చిన వారు ఇంటి మీదకు రావడంతో బెట్టింగుల బాగోతం బయటపడుతుంది. దీంతో నలుగురికి తెలిస్తే పరువు పోతుందనే భయంతో తల్లిదండ్రులు మూడో కంటికి తెలియకుండా అప్పులు తీర్చేస్తున్నారు. బయట వారి వద ్దనే కాకుండా ఆన్‌లైన్ లోన్ యాప్‌ను విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆన్‌లైన్ లోన్ యాప్స్ పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉన్నాయి. ఎలాంటి షూరిటి లేకుండా యాప్ లోన్స్ ఇస్తుండటంతో యువత పెద్ద మొత్తంలో అప్పులు చేస్తూ తీర్చలేక సతమతమవుతున్నారు. బెట్ి ంగుల కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక యువత, నిరుద్యోగులతో పాటు బానిసలైన నడివయస్సు వారు ఆత్మహత్యలుక పాల్పడ్డ సందర్భాలు ఉన్నాయి. బెట్టింగుల వల్ల నష్టపోయి ఆత్మహత్య చేసుకున్నప్పటికి పరువు పోతుందనే ఆవేదనతో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు చెప్పుకోవాల్సి వస్తుంది.

### పట్టుబడితే జైలుకే: జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

బెట్టింగులకు బానిసలు అవడం మూలంగా యువత పెద్ద మొత్తంలో డబ్బులు పొగొట్టుకొంటున్నారు. తల్లిదండ్రులను వేధించి మరి డబ్బులు తెచ్చి బెట్టింగులు పెడుతున్నారు. ఇది చట్టరీత్యా ఇది నేరం. క్రికెట్ బెట్టింగులపై జిల్లాలోని నిఘా పెట్టాం. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులను అప్రమత్తం చేశాం. యువత బెట్టింగ్ పెడుతూ పట్టుబడినా, బెట్టింగ్ పెట్ి నట్లు నిరూపణ అయినా జెలుకు వెళ్లాల్సి వస్తుంది.

# నాగార్జునసాగర్‌కు భారీగా వరద నీరు

మొదటి పేజి తరువాయి...



**నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న ఇన్ ఫ్లో :** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కతోంది. ఎగువన శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ జలశయానికి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో ప్రాజెక్టు 20 క్రస్ట్ గేట్లను 5 అడుగుల ఎత్తు ఎత్తి 1,61,800 నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయానికి ఎగువ నుంచి 2,04,064 క్యూసెక్కుల వరద వస్తుండగా అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా శుక్రవారం సాయంత్రం నాగార్జునసాగర్ డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312 టిఎంసి) లకు గాను 589.90 అడుగులు (311.7462) క్యూసెక్కులు నమోదైంది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 8,490 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 2,608 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,273 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులు వరద కాలువకు 600 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

# నవరాత్రి ఉత్సవాలకు గణనాధులు సర్వం సిద్ధం

మొదటి పేజి తరువాయి...

చిన్నా పెద్ద తేడా లేకుండ గణపతి బప్పా మోరియా...జైబోలో గణేష్ మహరాజ్‌కి అంటూ వినాయక విగ్రహలను మండపాలకు తరలించారు. నగరం, పట్టణం, పల్లెలు అనే తేడా లేకుండ వాడవాడల్లో అందంగా అలంకరించిన ప్రత్యేక మండపాలు వెలిశాయి. గత రెండు, మూడు రోజుల నుంచే వినాయక విగ్రహలను యువత డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ మండపాలకు వాహనాలపై తరలించారు. నవరాత్రులు వినాయక ఉత్సవాలు జరుగుతుండడంతో అధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది. తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాలను భక్తి శ్రద్దలతో జరుపుకోవడానికి యువజన సంఘాల ఆద్వర్యంలో నిర్వహించేందుకు సర్వం సిద్దం చేశారు. వినాయకుడి పూజలో వినియోగించే ఎర్ర తంగెడు పూలు, తామర ఆకులు, పూలు, వెలగ కాయలు, మొక్కజొన్న కంకులు, వటవృక్షా ఆకులు, కుంకుమ, పసుపు, సుగంధ ద్రవ్యాలు తదితర పూజా సామాగ్రికి గిరాకీ ఏర్పడింది. గ్రామాలలో లభించే ఈ పూజా పత్రదళాలను వ్యవసాయ కూలీలు, మహిళలు తీసుకొచ్చి విక్రయించారు. వినాయక చవితి రోజున నిర్వహించనున్న పూజా విదానం.. ఉదయాన్నే ఇంటిని శుభ్రం చేసుకుని మామిడి ఆకుల తోరణాలతో కట్టుకోవాలి. వాకిళ్ళను అలంకరించుకుని కుటుంబ సభ్యులంతా తలంటు స్నానం చేయాలి. దేవుని గది ఉంటే అందులో లేదా పరిశుభ్రమైన ప్రదేశంలో ఒక పీట వేసి దానిపై మనం తెచ్చుకున్న వినాయకుడి విగ్రహన్ని ఉంచాలి. తెచ్చిన పూజా సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలి. వినాయకుడికి ఉండ్రాళ్లు చాల ఇష్టం అవి చేసి తప్పని సరిగా సిద్దంగా ఉంచుకోవాలి. వినాయకుడి విగ్రహం పీటపై కొంచెం బియ్యం పోసి దానిపై ఒక పాత్రను ఉంచాలి. దానికి కుంకుమ, పసుపు రాసి బొట్టుపెట్టి దానిలో కొన్ని అక్షింతలు, పూలు వేసి దానిపై మామిడి ఆకులు ఉంచి ఆపై కొబ్బరికాయతో కలశం ఏర్పాటు చేసుకోవాలి. ఆ తరువాత పసుపు ముద్దతో చిట్టి పసుపు గణపతిని ఏర్పాటు చేసుకోవాలి. పసుపు, కుంకుమ, గంధం, ఆగరువత్తులు, కర్పూరం, తమలపాకులు, పూలు, పూలదండలు, అరటి పండ్లు, కొబ్బరి కాయలు, బెల్లం లేదా పంచదార, పంచామృతం, దీపారాదన, వత్తులు, వినాయకుడి ప్రతిమ, 21 రకాల ఆకులు, ఉండ్రాళ్ల పాయసంతో పూజలు నిర్వహించనున్నారు. ఉత్సవాల నిర్వహణకు వినాయక మండపాల అలంకరణ కోసం సామాగ్రి భారీగా నిర్వహకులు కొనుగోలు చేశారు. భక్తి శ్రద్దల మధ్య వినాయక చవితి పండుగను ఊత్సాహంగా జరుపుకునేందుకు సర్వం సిద్దమైంది.



## పీఆర్‌టీయు టీఎస్ అనుముల మండల కార్యవర్గ నూతన కమిటీ ఎన్నిక

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6:**

అనుముల మండల పీఆర్‌టీయు టీఎస్ నూతన కార్యవర్గ కమిటీని శుక్రవారం నిర్వహించిన సర్వ సభ్య సమావేశాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన మండల అధ్యక్షులుగా మంచికంటి మధు, ప్రధాన కార్యదర్శిగా చెన్ను వెంకట్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా శివప్రసాద్, రాములు,మండల ఉపాధ్యక్షులుగా కుంచం హరివర్ధన్, మహిళా ఉపాధ్యాక్షురాలుగా డి.సత్యవతి, మండల కార్యదర్శిగా అహ్మద్, మహిళా కార్యదర్శిగా బి.దివ్యలక్ష్మి, భాగ్యశ్రీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో మరోసారి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందు మంచి కంటి మధు మండల ప్రాథమిక సభ్యులకు దన్యవాదాలు తెలియజేశారు. ఈఎన్నికకు ఎన్నికల అధికారులుగా దండ వీరారెడ్డి, దేవేందర్, గుర్రం రవిలు వ్యవహరించగా కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాశం నారాయణ రెడ్డి,




గౌరవ అధ్యక్షులుగా ఒరుగంటి శ్రీనివాస్, అనుముల మండల విద్యాధికారి లావూరి బాలు, గుండా కృష్ణమూర్తి, కొల్లు శ్రీనివాస్, నెమలి వెంకట్‌రెడ్డి, సైదులు రావుగౌతమ్, సత్రునాయక్, చింతల వెంకటేశ్వర్లు, సోమగాని శ్రీనివాస్, పాంపాటి అరవింద్‌కుమార్, లోక్యనాథ్, పాండరయ్య, పులా రెడ్డి, శ్రీనివాస్, అద్దంకి సునీల్, సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్, సైదులు, కృపాకర్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పెట్టి పర్యావరణాన్ని కాపాడాలి

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6:**



మట్టి వినాయక విగ్రహాలను పెట్టి పర్యావరణాన్ని కాపాడాలని హాలియా మున్సి పాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియా మున్సి పాలిటీ కార్యాలయంలో ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపాల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, వైస్ చైర్ పర్సన్ సలహాదారులు పిల్లి అంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వాపల సైదులు, మున్సిపాల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధులను అరికట్టడం కోసం ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా పాటుపడాలని జిల్లా ఎడిపిహెచ్ఓ డా॥మనోహాకర్ అన్నారు. చౌటుప్పల్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రాంగణంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎపిడిహెచ్ఓ డా॥మనోహార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా॥రామకృష్ణ, డిఎల్ఓ సాయి శోబ, పిఓఎన్‌సిడి డా॥ఎం.సుమన్ కల్యాన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు తప్పని సరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ఏ బిడ్డ కూడా వ్యాధి నిరోధక టీకాలు తీసుకోకుండా ఉండకూడదన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే తెమడ పరీక్షలు నిర్వహించి టిబి లక్షణాలు ఉన్నట్లైతే మందులు తీసుకోవాలన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6:**



మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మాలే ప్రవీణ్‌రెడ్డిఅనురాధ కుమారుడి నూతన పట్టుప్రస్తాలంకరణ కార్యక్రమం నిర్వహించగా కార్యక్రమానికి హాజరుకాకపోవడంతో శుక్రవారం జానారెడ్డి సతీమణి సుమతీలు ప్రవీణ్‌రెడ్డి నివాసంలో కుమారుడు కనిష్క్ శ్రీరెడ్డిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపాల్ చైర్‌పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, గుర్రం అమరేందం రెడ్డి, నకిరేకంటి సైదులు, నిమ్మల లక్ష్మారెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

## చిన్నకొండూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో దివీస్ నోటు పుస్తకాల పంపిణీ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం రూ.2.76 లక్షలతో సమకూర్చిన నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్‌ను శుక్రవారం పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాములు, క్రాంతి, కుమారస్వామి, జె.శైలజ, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## గన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్ అరుణ మాట్లాడుతూ గర్భిణీలు, తల్లులు, పిల్లలు అంగన్‌వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం మేరి, ఆశా కార్యకర్త సరిత, ఆయా విమల, తల్లులు, గర్భిణీలు, పిల్లలు తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



బీబీనగర్‌కు చెందిన ఉప్పలంచి రమేష్(50) తను చేస్తున్న వ్యాపారంలో నష్టం రావడం, జీవనోపాధి దెబ్బతిన్నదని మనోధైర్యం కోల్పోయి శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. మృతుడు గత కొంత కాలంగా బర్ల వ్యాపారంతో పాటు కిరాషా షాపు నిర్వహించేవాడు. వ్యాపారం సరిగ్గా సాగకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య ఉప్పలంచి పుష్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తుంగతుర్తి మండలం, గానుగుబండ గ్రామానికి చెందిన ఆటో మెకానిక్ పులి ధనుంజయ్య(24) హైదరాబాద్‌కు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ సి.యాదవరెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## మట్టి గణపతుల పంపిణీ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**




మట్టి గణపతులను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక ట్రినిటీ పాఠశాల, భారత్ సేవా సహకార ఫోరం ట్రస్టు సభ్యులు బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యం లో బస్వరాజు శ్రీనివాస్ సహకారంతో సమకూర్చిన మట్టి గణపతులను శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిబి. కృష్ణారావు, ఉజ్జిని మంజుల, బొడిగె అరుణ బాలకృష్ణ, కాంశెట్టి చంద్రశేఖర్, మునుకుంట్ల సత్యనారాయణ, గంగ రాములు, చెరుకు లింగస్వామి, చిలువేరు శ్రీశైలం, మహ్మద్ అమీర్ తదితరులున్నారు.

## మాజీ జెడ్పిటీసీ మృతి

**కోదాడ ప్రభాతవార్త:**



కోదాడ మాజీ జెడ్పిటీసీ మందలపు కృష్ణకుమారి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. జెడ్పిటీసీ మృతి పట్ల రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తం కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ప్రకటనలో తమ సంతాపాన్ని తెలియజేశారు. కృష్ణకుమారి మృతి పార్టీకి తీరని లోటు అని, వారి కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటామన్నారు. కృష్ణకుమారి మృతిపై స్థానిక నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, రమేష్, నూనె సులోచన, ఎరినేని వెంకటరత్నం బాబు, బత్తినేని హనుమంతరావు, కందుల కోటేశ్వరరావు, తూమటి వరప్రసాద్ రెడ్డి, ఒరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నల్లజాల శ్రీనివాసరావు, సాదినేని అప్పారావు, మల్లెల రాణి, బ్రహ్మయ్య, తొండపు సతీష్ తదితరులు సంతాపం తెలిపారు.

## వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

నడిగూడెం,(ప్రభాతవార్త):



వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తహసిల్దార్ సరిత అన్నారు. భారీ వర్షాలకు వరదల కారణంగా నష్టపోయిన బాధితులకు శుక్రవారం బియ్యం, నూనె, చింతపండు, తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. నడిగూడెం, కాగితరామచంద్రాపురం గ్రామాలకు చెందిన వరద బాధితులకు తక్షణ సహాయం అందించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ఇమామ్, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, సుధీర్, లింగారెడ్డి, వెంకట్రెడ్డి, గుండు శ్రీను, లింగయ్య, మహేందర్, నాగరాజు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## చదువు ప్రాధాన్యతను గుర్తించాలి

నడిగూడెం,(ప్రభాతవార్త):



స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో శుక్రవారం జిల్లా బాలుర పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పాఠశాల బాలికలకు విద్యార్థి దశలో ఆలోచన విధానం, విద్యార్థి పాత్రపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారి షేక్ మీరా మాట్లాడుతూ .. సమాజంలో ప్రతి విద్యార్థి ఆలోచన విధానం మారాలని, భవిష్యత్తుకై లక్ష్యంతో చదువుకోవాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. తల్లిదండ్రులు, తమ పిల్లల మీద పెట్టుకున్న ఆశలు నెరవేర్చేందుకు కష్టపడి చదవాలన్నారు. అన్ని అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల దశలో విద్యార్థులు తీసుకునే నిర్ణయాలే జీవితానికి పునాది అన్నారు. బాలరక్ష భవన్ అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ .. బాలికలు మంచిగా చదువుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పేరుప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ అధికారి వంశీ, 1098 గురించి వివ రించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, ఊర్మిల, గంగా భవాని, శైలజ, ఫాతిమ, మీరా, శ్రీలక్ష్మి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## నీరు నిల్వ ఉండకుండా చూడాలి

నడిగూడెం, ప్రభాతవార్త :



వర్షాలు కురుస్తున్నందున ఇంటి చుట్టపక్కల ప్రదేశాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, కోదాడ సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్ అన్నారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నడిగూడెంలో పరిస రాలను పరిశీలించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటే దోమలు వ్యాపించ కుండా ఉంటుందన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్గున్యా, మెదడు వాపు, బోధకాల వ్యాధులు రాకుండా ఉండాలంటే నీరు నిల్వ లేకుండా చేయాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించా లన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అమర్కుమార్, హరినాథ్, కృష్ణమూర్తి, సుజాత, సైదమ్మ, శ్రీలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## గండ్ల మరమ్మత్తులకు రూ.210.50లక్షలు మంజూరు

నడిగూడెం,ప్రభాతవార్త :

మండలంలోని కాగితరామచంద్రాపురం, సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గండ్లు పూడ్చేందుకు గాను మరమ్మత్తులు జరిపించేందుకు రూ.210.50లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి రాహుల్బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి కృషితో నిధులు మంజూరు అయినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్రెడ్డి తెలిపారు. పనులు వెంటనే ప్రారంభించి పూర్తి గావించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నిధులు మంజూరు చేయించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గండ్లు పడి వరి పొలాలు మునిగిపోవడంతో రైతులు నష్టపోయిన కారణంగా వెంటనే మరమ్మత్తులు చేయించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. అదేవిధంగా కాగితరామచంద్రాపురం లిఫ్ట్ కాలువ మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి గావించేందుకు మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డితో పాటు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల పరిధిలోని ముకుందపురం గ్రామంలో గల ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో ప్రేమ్ కిరణ్ మౌనికల మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాత కోటేశ్వరరావు మాట్లాడుతూ.. శుభకార్యాల సందర్భంగా ప్రతి ఒక్కరూ వేడుకల పేరిట డబ్బులు వృధా చేయకుండా పేదలకు ఉపయోగపడే విధంగా సేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గత 20 సంవత్సరాలకుపైగా ఎంతోమంది వృద్ధులను చేరదీసి సేవ చేస్తున్న వృద్ధాశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్విక్, మందవ మురళీకృష్ణ, ఉప్పగండ్ల శ్రీనివాసరావు, గాయం ఉపేందర్ రెడ్డి, యలమంచిలి శ్రీనివాసరావు, కొమ్మూరి గోవర్ధన్, లక్ష్మి, ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి

-కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఏ.కిరణ్

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల పరిధిలోని నరసింహుల గూడెం, రేపాల గ్రామాలలో గల వివిధ రకాల పంటలను పరిశీలించినట్లు కేవీకే-గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ తెలిపారు. క్షేత్రపర్యటనలో భాగంగా పత్తిలో రసం పీల్చే పురుగులు అయిన పెనుబంక, పచ్చదోమ, తామరపురుగుల వంటివి గుర్తించారు. వాటి నివారణకు, అధిక వర్షాలకు వివిధ పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకుడు జి.సంతోష్, రైతులు బండారు వెంకటేశ్వర్లు, నంద్యాల వెంకట్ రెడ్డి, మొగిలిచెర్ల పరశురాములు, అంకుర్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎండీ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



## కాలువ గండ్లను వెంటనే పూడ్చించాలి

నడిగూడెం,(ప్రభాతవార్త):



మండలంలోని కాగితరామచంద్రాపురం ఎడమ కాలువ కట్టకు రెండు చోట్లగండ్లు పడి రైతులు నష్టపోయినందున వెంటనేపూడ్పించాలని బీఆ ఎస్ నాయకులు శుక్రవారం తహసిల్దార్ సరితకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... అధికారుల నిర్లక్ష్యం కారణంగా గండ్లు పడి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎస్కేప్ తలుపులు మరమ్మత్తులు చేయించాలన్నారు. ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఇసుక మేటలు వేసిన ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, నాయకులు ఉపేందర్, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, భువనగిరి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరగోవిందు, శ్రీనివాసరావు, గురుస్వామి, రవి, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో నష్టపోయిన జర్నలిస్టులకు అండగా ఉంటాం

మునగాల ప్రభాతవార్త:

గతవారం కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి కోదాడ అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో కోదాడ పట్టణంతోపాటు వివిధ మండలాలలో వరద తీవ్రతకు అనేక మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాలలో జర్నలిస్టుల ఇళ్లలోకి నీరు చేరి, ఆర్థికంగా నష్టపోయారు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ ఆదేశాల మేరకు, పట్టణానికి చెందిన ఇద్దరు జర్నలిస్టులు, అనంతగిరి మండల గొండ్రియాల గ్రామానికి చెందిన జర్నలిస్టులు ముగ్గురికి రూ.11వేల చొప్పున చెక్కులను శుక్రవారం కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విపత్కర పరిస్థితులలో ఆపదలో ఉన్న జర్నలిస్టులను తాము ఎన్నడు ఆదుకుంటూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నెబోయిన పూర్ణచందర్రావు, మరికంటి లక్ష్మణ్, తోటపల్లి నాగరాజు, నూకపంగు గోపాల్, షేక్ నజీర్, భీమ శేఖర్, కాసర్ల సత్యరాజు, మహమూద్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పొలాలను పరిశీలించిన ఏవో

**మునగాల ప్రభాతవార్త:** మునగాల మండల పరిధిలోని వర్షం కారణంగా నీట మునిగిన పంట పొలాలను ఏవో బుంగ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొలాలను అధిక వర్షాలకు మాధవరం రెవెన్యూ పరిధిలో గల విజయ రాఘవాపురం గ్రామ రైతులకు సంబంధించిన సుమారు 50 ఎకరాల వరి పొలాలు పూర్తిగా నీటిలో మునిగి నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్, నష్టపోయిన రైతులు బత్తిని లక్ష్మీనారాయణ, గన్న రవి, సుంకర రమేష్, గన్న లక్ష్మీనారాయణ, పస్తం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






# సాయుధ పోరాట చరిత్రను వక్రీకరణ చేస్తున్న బీజేపీ

-సెప్టెంబర్ 17ను అధికారికంగా జరపాలి
-ఈనెల 11 నుండి జిల్లా వ్యాప్తంగా పోరాట వారోత్సవాలు
-పల్లా వెంకట్ రెడ్డి సీపీఐ జాతీయ కమిటీ సభ్యులు

*నల్లగొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

భూమి కోసం, భుక్తి కోసం దొరలు భూస్వాములు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటానికి హిందు, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా అబద్దపు ప్రచారాలు చేస్తూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం బీజేపీ మానుకోవాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మగ్దూమ్ భవనంలో జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంల నైజాంకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం తెలంగాణ అగ్నికణంగా మారిందని అన్నారు. నాడు దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, అమరత్వంతో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూమ్ మోహినొద్దీన్‌లు సాయుధ పోరాటానికి పిలుపు నివ్వడంతో ప్రజలంతా నిజాంకు వ్యతిరేకంగా పోరాటం సాగించారని ఈ పోరాటంలో 4వేల అమరవీరుల రక్తదర్పణంతో చేయడం జరిగిందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రైతాంగం సాయుధ పోరాట వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు




పిలుపునిచ్చారు. అందులో భాగంగా సాయుధ పోరాట చరిత్ర గలిగిన చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో 11న అమరవీరుల స్తూపం వద్ద సాయుధ పోరాటం వారోత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా రాష్ట్ర సీనియర్ నాయకులు ఉజ్జని రత్నా కర్‌రావు, ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా సహాయకార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొడ్డుపల్లి వెంకట రమణ, గురిజ రామచంద్రం, బొల్గురి నరసింహ,తిర్పారి వెంకటేశ్వర్లు, ఆర్ అంజ చారి, పబ్బు వీరస్వామి, నలపరాజు రామలింగయ్య పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

*దేవరకొండ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*



బ్రాహ్మణ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని దేవరకొండ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం సమన్వయకర్త వైద్యుల కృష్ణమూర్తి, నియోజకవర్గ కన్వీనర్ కురుమేటి వంశీకృష్ణ శర్మ, నూతన అధ్యక్షుడు కురుమేటి రవిప్రసాద్‌శర్మలు అన్నారు. శుక్రవారం పట్టణంలో కోదండ రామా లయంలో జరిగిన నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం నూతన కార్య వర్గం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బ్రాహ్మణ సంఘం నూతన భవన నిర్మాణానికి రూ. 1,00,000 మంజూరు అయ్యాయని భవనం నిర్మాణం వేగవంతం పూర్తి అయ్యేలా ఎమ్మెల్యే బాలు నాయక్ సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. బ్రాహ్మణు లందరూ ఐక్యంగా ఉండి సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం కమిటి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి శర్మ, ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ శర్మ, కార్యదర్శి గాదే కిషోర్ శర్మ, కోశాధికారి కురుమేటి రవి, ఉపాధ్యక్షులు సాయి విశ్వనాద్‌శర్మ, చంద్ర శేఖర్ శర్మ, ప్రచార కార్యదర్శి గంప శశికుమార్ శర్మ, మీడియా ఇంచార్జిలు గాదె గిరిధర్‌రావు, ఈటూరి రజిని కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బైరు మల్లయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలి

-4వ వర్థంతి సభలో సీపీఎం నేతలు




**నల్లగొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధులు సీపీఎం సీనియర్ నాయకులు బైరు మల్లయ్య స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి అయిలయ్య, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం 4వ వర్థంతి నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్య మించడమ ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేయడంతో పోటీపడుతున్నాయని విమర్శించారు. బాజాపా కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు, ఇండియా పేరును భారత్ మార్చడమంటే సంఘ్ పరివార్ శక్తుల ఎజెండాను ముందుకు తీసుకవచ్చి ప్రజలపై బలవతంగా రుద్దుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడటంలో రాష్ట్ర ప్రభుత్వం మెతకవైఖరిని ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. బైరి మల్లయ్య చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి నిలకడగా పార్టీ కోసం పనిచేశారని గుర్తు చేశారు. వారు గీత కార్మికుల సమస్యలపై కాకుండా వ్యవసాయ కార్మికులు, రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఫలితాలు సాధించారని చెప్పారు. నాటి నకిరేకల్ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి సహకారంతో పేదలకు భూములు పంచడంలో, ఇండ్ల స్థలాలను పంపిణీలో కీలక పాత్ర పోషించారు. గీసే వాడికే చెట్టు కావాలని అనేక పోరాటాలు సాధించారన్నారు. అబ్కారీ శాఖ వేధింపులకు వ్యతిరేకంగా గీత కార్మికులు సమీకరించి అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల శంకరయ్య, మహ్మద్ సలీం, పి.నర్స రెడ్డి, దండపల్లి సత్తయ్య, పామనగుండ్ల అచ్చాలు, కొండ వెంకన్న, నలుపరాజు సైదులు, బీమగాని గణేష్, బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

ప్రిన్సిపల్ శంకర్, కరస్పాండెంట్ రాజు



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** మట్టి వినాయక విగ్రహాల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని ప్రిన్సిపల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అరూరి రాజు అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా శుక్రవారం విద్యార్థులు స్వయంగా చెరువులోని మట్టిని తీసుకొచ్చి మట్టి వినాయక ప్రతిమలను పదుల సంఖ్యల్లో తయారు చేసి ప్రదర్శి ంచారు. ఈ సందర్భంఆ వారు మాట్లాడుతూ ప్రమాదకర, విష పూరిత రంగులతో ఆకర్షనీయంగా తయారు చేసే వినాయక విగ్రహాలతో పర్యా వరణానికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. అందుకే గత ఎనిమిదేళ్ళుగా పర్యావరణ హితంగా ఉండే మట్టి వినాయక విగ్రహాలను పాఠశాలలోనే విద్యార్థులతో తయారు చేయిస్తున్నాం. ఈ విగ్రహాలను విద్యార్థులు తమ ఇళ్ళల్లో చవితి రోజున పూజలు చేసేందుకు తీసుకెళ్తారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు స్వరూప, సంగీత, సుజాత, స్రవంతి, మాధవి, ప్రవళిక, ఇందిరా,సుమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

-నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రసిడెంట్ గుమ్మల మోహన్ రెడ్డి

*నల్లగొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించడంతో పాటు సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రసిడెంట్ గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్‌క్లబ్ కమిటీ కార్యవర్గం శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి నల్లగొండ పట్టనంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కెటాయించడం కోసం కృషి చేస్తామన్నారు. ప్రెస్‌క్లబ్ కోసం తాత్కాలిక భవనంతో పాటు స్థలాన్ని కెటాయించి అధునాతనమైన నూతన భవనాన్ని నిర్మించే వరకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు సంబంధించిన పలు విషయాలపై కులంకషంగా చర్చించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో టీయుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, కోశాధికారి



దండంపల్లి రవికుమార్, కమిటీ సభ్యులు జిల్లా యాదయ్య, మనే శోభన్‌బాబు, ఉబ్బని సైదులు, సల్వాది జానయ్య, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, దున్న ప్రేమ్‌కుమార్, వెంకన్న, ముచర్ల విజయ్, శ్రీనివాస్, పాలకూరి శేఖర్, నీలకంఠం మదు, సత్యం, నిమ్మల కోటి, ఒడపల్లి మదు, భాస్కర్, చంద్రశేఖర్, కలీం, సతీష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 6 ప్రబాతవార్త*

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అక్కెనపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులకు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్ట మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని,పర్మినెంట్ చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు.గత 30 సంవత్సరాల నుండి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌గా, 20 సంవత్సరాలనుండి ఆశాలు, ఎన్‌హెచ్ఎం స్కీమ్‌లో భాగంగా పనిచేస్తున్నారు.వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాగలకు చెందిన క్లిష్ట సమయంలో కూడా వైద్య సువలను అందించడంతో పాటు, ఎప్పటికప్పుడు దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి అరికట్టడంలో , సుఖ ప్రసవాల సంఖ్యలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వీరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి కష్టాన్ని గుర్తించి తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆశల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.కార్యక్రమంలో కె.వాణి, ఎస్ సంధ్య, అరుణ, పద్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు వార్త

# ఆశాల సమస్యలు పరిష్కరించాలి

..పిహెచ్‌సిలో డా. సుమన్‌కు వినతి

**మర్రిగూడ,6సెప్టెంబర్,ప్రభాతవార్త:** ఆశాడే సందర్భంగా దేశవ్యాప్తంగా పని చేస్తున్న ఆశావర్కర్లను కేంద్రప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని,ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో మర్రిగూడ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.సుమన్‌కు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ఆశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా ఆశాలు 10 లక్షలమంది పని చేస్తున్నారని ,వారు దళిత బలహీన వర్గాలకు చెందినవారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నా రని అన్నారు.ఆశాలనుకార్మికులుగా గుర్తించాలని,కనీస వేతనం 26వేలు ,గ్రాట్యుటీ ,పెన్షన్ అన్ని సామాజిక భద్రత ప్రయోజనాలకు నెలకు 10వేల



రూపాయలు చెల్లించాలని,అన్ని రకాల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని,తదితర సమస్యలను నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్య దర్శులు జంపాల వసంత,మట్టం భాగ్యమ్మ, ఏర్పుల పద్మ,ఊరిపక్క మేరి, అందుగుల యాదమ్మ, రామావత్ జయమ్మ,లక్ష్మి, విజయమ్మ,కాలం సుజాత ,తదితరులు పాల్గొన్నారు.

# బెల్టుషాపుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ శ్రమించాలి

మునుగోడు,6సెప్టెంబర్,ప్రభాతవార్త:



స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాలమేరకు మునుగోడు పట్టణంలో బెల్టు దుకాణాలను పూర్తి స్థాయిలో మూసివేయించేందుకు ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు కార్యకర్తలకు సూచించారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మద్యం వల్ల అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతుండటంతో చలించిపోయిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి పూర్తి స్థాయిలో మద్యం విక్రాయలను నిర్మూలించాలని నిర్ణయించుకున్నారని ,ఆయన నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ అది అమలు చేసేందుకు పట్టణంలోని బూతులవారిగా బెల్టు దుకాణాల నిర్మూలన కమిటిలను ఏర్పాటు చేసుకుని బెల్టు దుకాణాలను నిర్వహించేవారికి ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయాలని అన్నారు.అదేవిదంగా గ్రామంలోని మహిళలతో కలిసి ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే తెలిపారన్నారు.ప్రతి కార్యకర్త శక్తివంచనలేకుండా పని చేసి ఎమెల్యే నిర్ణయాన్ని నూటికి నూరుశాతం అమలయ్యేలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,మునుగోడు మాజి ఎంపిపి కర్నాటి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,పాలకూరి యాదయ్య,మాజి సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న,జాల వెంకనన,పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు,మాజి ఎంపిటిసి పందుల భాస్కర్,పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి,పాల్వాయి జితేందర్‌రెడ్డి, సాగర్ల లింగస్వామి, బొల్లం వెంకన్న, ఎండి అన్వర్,బొడ్డు యాదయ్య, దుబ్బ ప్రభాకర్,డెవలప్‌మెంట్ కమిటి సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా భిక్షం

మర్రిగూడ,6సెప్టెంబర్,ప్రభాతవార్త:



మర్రిగూడ మండలం శివన్న గూడ గ్రామం ప్రైమరీ స్కూల్లో ఉపాధ్యాయుడిగా పని చేసునతన్న చాలా భిక్షం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ,డిఈవో భిక్షపతి చేతులమీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. నర్వేపల్లి రాధాకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా మెమెంటోను అంద జేసినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ భిక్షం మాట్లాడుతూ ఇదే ఊర్లో చదువుని,ఇదే స్కూల్లో టీచర్‌గా పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు,విద్యాశాఖకి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా అన్నారు.

# కాలుష్య రహితంకాని మట్టి విగ్రహాలను పూజించాలి

...అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్‌రావు

...జెడ్పీహెచ్‌ఎస్‌లో మట్టివిగ్రహాల పంపిణి

**మునుగోడు,6సెప్టెంబర్,ప్రభాతవార్త:** కాలుష్యరహితం కాకుండా మట్టి విగ్రహాలను పూజించాలని అడిషనల్ కలెక్టర్ టి.పూర్ణచందర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టరాఫ్ పారిస్‌తో చేసిన వినాయక విగ్రహాలను వాడవద్దని పిలుపునిచ్చారు.అలాంటి విగ్రహాలవల్ల నీళ్ల కలుషితం అవుతాయని ,తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి తమ భక్తిని చాటుకోవాలన్నారు.



ఎలాంటి అవాంఛనీయ సంఘలను జరుగకుండ గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కె.మురళి, మండల అభివృద్ధి అధికారి కె.పూజ,పాఠశాల ప్రధానోపాద్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరేకంటి చంద్రయ్య సేవలు చిరస్మరణీయం

...మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి,6సెప్టెంబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన మాజి మార్కెట్ డైరెక్టర్,బిఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆరేకంటి చంద్ర్య పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం అని నల్లగొండ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు ,దేవరకొండ మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో ఆరేకంటి చంద్రయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయ్య మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు.చంద్రయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర కంకణాల వెంకట్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిన విద్యాసాగర్‌రావు,దండేటికర్ ప్రసాద్,వింజమూరి రవి,జంగయ్య, దండేటికార్ మోహన్,బిచ్యనాయక్,ఆరేకంటి రాధాకృష్ణ, ఆరేకంటి మురళి,తదితరులు ఉన్నారు.

# ప్రజల ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి

...డా.శ్రీదేవి,డా.ఇక్బాల్

**చింతపల్లి,6సెప్టెంబర్,ప్రభాతవార్త:** మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది శ్రద్ధవహించాలని చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్.శ్రీదేవి,డాక్టర్ ఇక్బాల్ సూచించారు. శుక్రవారం స్థానిక పిహెచ్‌సిలో వారి ఆధ్వర్యంలో ఆశాడే కార్యక్రమం నిర్వహించి ఆశా కార్యకర్తలకు పలు సూచనలు,సలహాలు అందించారు. ప్రజల ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. ఆశా కార్య కర్తలు వారి పరిధిలోని గ్రామాలలో నిత్యం పర్యటిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ,ఆరోగ్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు.సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉంటూ దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూసుకోవాలని అన్నారు టిబి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి పిహెచ్‌సిలో పరీక్షలు చేయించాలని,బిపి,షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి నెలకు సరిపడా ఎన్సీడి కిట్లను అందజేయాలని ఆశావర్కర్లకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాణి,ఏఎన్‌ఎంలు,వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

చింతపల్లి,6సెప్టెంబర్,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు యతీష్‌కుమార్‌కు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కింది. అవార్డులను నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం రోడ్లు భవనాలు,సినీ ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,కలెక్టర్ నారాయణరెడ్డి,డిఈవో భిక్షపతి చేతులమీదుగా అవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రిన్సిపల్ రైసున్నిసాబేగం, ఉపాధ్యాయులు ,విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడంపట్ల చింతపల్లి మండలానికి ,ప్రభుత్వ పాఠశాలకు గర్వకారణమని ఎంఈవో గురువారావు ,గ్రామస్తులు అభినందించారు.

# పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలి

**మోతె,6సెప్టెంబర్,ప్రభాతవార్త:** గర్భిణీలు,బాలింతలు,చిన్నపిల్లలు పోషకవిలువలు ఉన్న ఆకుకూరలు,పాలు,పండ్లు ,గుడ్లు ,చేపలు ,గింజలు ,రాగులు, జొన్నలు ప్రతి రోజు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహారావు అన్నారు. శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యం లో మోతె మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్‌లో పోషణ అభియాన్, పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో శ్రీవాణి, ఎంపిడివో ఆంజనేయులు,ఏసిడిపివో సాయిగీత, అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి,పిహెచ్‌ఎన్ యజయలక్ష్మి,అంగన్వాడీ టీచర్లు,కిషోర బాలికలు,గర్భిణీలు,బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువతలో సాయుధ పోరాట పటిమ, స్వాతంత్ర్య స్ఫూర్తిని కలిగించాలి





- స్మారక స్థూపం వద్ద నివాళులర్పించిన నాయకులు
- గుండ్రాంపల్లి నుండి వీరులు నడిచినదారుల్లో శౌర్య యాత్ర ప్రారంభం
- సిపిఎం కేంద్ర కమిటి సభ్యుడు చెరుపల్లి సీతారాములు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** తెలంగాన సాయుధ రైతాంగ పోరాట పటిమను, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నేటి యువతలో కలిగించాలని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్స వాలను పురస్క రించుకొని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని అమరవీరుల స్మారక స్థూపం నుండి ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన వీరులు నడిచిన శౌర్య యాత్ర ప్రారంభ కార్యక్రమానికి ఆయన ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిలతో కలిసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా అమరవీరుల స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం శౌర్య యాత్రను వారు జెండా ఊపి ప్రారం భించారు. ఈ సందర్భంగ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ నేటి యువతలో దేశభక్తిని పెపొందించాల్సి న బాద్యత రాజకీయ పక్షాలకే కాకుండా, పాలక పక్షాలపై కూడా బాధ్యత ఉందన్నారు. భూమికోసం, భుక్తికోసం పేద ప్రజల విముక్తి కోసం జరిపిన వీరోచిత పోరాటం తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. అదే విధంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబు పాలనలో పేదలపై బలవంతపు పన్నులు వసూలు చేస్తూ, రజాకార్ల ముఠా నాయకుడు మగ్బూల్ అనుచరుడిగా పేద ప్రజలపై దౌర్జన్యంగా మాన ప్రాణాలు దోచే పాశం పుల్లారెడ్డి తలనరికి గుర్రంపై గ్రామాల్లో ఊరేగింపుగా తిప్పిన చరిత్ర నాటి కమ్యూనిస్టు పార్టీ నాయకులదే అన్నారు. సీనియన్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ప్రపంచ చరిత్రలో ప్రముఖమైన పాత్ర ఉందని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగా పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని 4వేలు మంది వీరులు ప్రాణ త్యాగాలు చేసిన నేపథ్యంలో ఈ ప్రాంతంలో వెట్టిచాకిరి విముక్తి జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు, నృత్యాలు, పాటలు పలువురిని ఆకట్టు కున్నాయి. సీపిఎం మండల కమిటి సభ్యుడు కత్తుల లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటి సభ్యుడు తుమ్మల వీరారెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కట్ట నరసింహ, ప్రధాన కార్యదర్శి వేముల ఆనంద్, పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్న వెంకులు, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధానకార్యదర్శి కుమ్మరి శంకర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు అరుణ, , వంటెపాక వెంకటేశ్వర్లు, సుదీర్, ఎండి జహంగీర్, కత్తుల యాదయ్య, జోగు లక్ష్మయ్య, నారాయణరెడ్డి, మెట్టు నరసింహ , లడే రాములు, శంభయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బందూకులను పట్టించిన చరిత్ర సాయుధ పోరాటానిదే

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** బాంచెన్ దొర... నీ కాల్మొక్కుతా అన్న చేతులతోనే బందూకులను పట్టించిన ఘన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాటానిదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరితో కలిసి మాట్లాడారు. దున్నేవాడిదే భూమి, గీసే వాడిదే చెట్టు అనే నినాదంతో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాట ఘట్టం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఉందన్నారు. మనిషిని మనిషిగా చూడని సమాజంలో కొంతమంది భూస్వాములు, పటేల్, పట్వారీలు, రజాకార్ మూకల సహకారంతో అమాయక ప్రజలపై జరిపే అకృత్యాలను ఎండగట్టడమే నాటి కమ్యూనిస్టు పార్టీ నాయకుల త్యాగాల చరిత్ర అని కొనియాడారు. సీనియర్ జర్నలిస్టుపాశం యాదగిరి మాట్లాడుతూ నాటి నాయకులతో ఉన్న సేవా దృక్పథం, నేటి రాజకీయ నాయకులలో లేకపోవడం విచారకరమన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రకు మతరంగు పూయడం వలన హిందూ, ముస్లింల ఐక్యతను దెబ్బతీస్తుందని అన్నారు. నిజాం రజాకార్లు జరిపిన హత్యలలో 1500 మంది ప్రాణాలు కోల్పోతే రాష్ట్ర వ్యాప్తంగా నెహ్రూ సైన్యం చేతిలో 2500 మందికి పైగా ప్రాణాలు బలిచ్చారని, చరిత్రను వక్రీకరించే వాళ్ళకు సమయం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కమిటి సభ్యుడు తుమ్మల వీరారెడ్డి, ప్రజాన్యాటమండలి రాష్ట్ర అధ్యక్షుడు కట్ట నరసింహ, ప్రధాన కార్యదర్శి వేముల ఆనంద్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, బొజ్జ చిన్నవెంకులు, అవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీను, మల్లం మహేష్, కత్తుల లింగస్వామి, అరుణ, పరమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులకు మౌఖిక పరీక్ష

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 6 ప్రబాతవార్త



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం నిర్వహించిన పిహెచ్‌డి ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్‌ధలకు ఈ నెల 9న మౌఖిక పరీక్ష నిర్వహించ నున్నట్లు డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి తెలిపారు.విద్యార్థులకు ముందుగానే సమాచారం అందించిన దృష్ట్యా ఉదయం 10 గంటల కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకుని సకాలంలో పరీక్షలో పాల్గొనాలని తెలిపారు.కెమిస్ట్రీ , కంప్యూటర్ సైన్స్ మరియు ఎంబిఏ విభాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని ఆయన తెలిపారు.

## పర్యావరణ కాలుష్య రహిత సమాజం కోసం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 6 ప్రబాతవార్త



ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకంతో పర్యావరణ కాలుష్యం పురుగుతుందనే అవగాహన ప్రజల్లో కల్పించి మట్టివినాయకులను వాడి పర్యావరణ కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తున్నరు పట్టణ కేంద్రానికి చెందిన కందగట్ల శ్రీనివాస్ .గత కొన్ని సంవత్స రాలుగా మట్టివినాయకులను పట్టణం లో ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. శుక్రవారం గ్రామంలో బుజ్జి బుజ్జ బొజ్జ గణపయ్యలను పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న చిన్న కృషిని అందరూ అభినందించారు.




## టిపిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్

హర్షం వ్యక్తం చేసిన అలుగుబెల్లి



**కేతేపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడిగా బొమ్మగాని మహేష్‌కుమార్ గౌడ్‌ని నియమించినందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్గేకి మరియు సోనియాగాంధీకి రాహుల్ గాంధీకి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి టిపిసిసి కిఆసణ్ కాంగ్రెష్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి తెలిపారు. మొదటినుండే పార్టీ కొరకు ఎంతో కష్టపడ్డ వ్యక్తి, విద్యార్థి దశ నుండి కష్టపడుతూ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్‌గా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేటందుకు ఎంతో కృషి చేసిన కష్టపడ్డ వ్యక్తి నేడు పిపిసి అధ్యక్షుడిగా నియమించినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. బలహీన వర్గానికి చెందిన బలమైన వ్యక్తి ఈరోజు పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గర్వకారణం అని పత్రికా సమావేశంలో తెలియజేయడం జరిగింది.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతకు పౌర సన్మానం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 6 ప్రబాతవార్త



దాశరధి పురస్కార గ్రహీత, కేరెళ్ళ గ్రంధాలయ వ్యవస్థాపకులు ఇటీవలి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా కేంద్ర ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డును అందుకున్న ప్రముఖ సాహితీ వేత్త డా॥కూరెళ్ళ విఠలాచార్యకు నల్లగొండ సాహిత్య, సామాజిక , సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన నల్లగొండలోని విశ్వకర్మ భవన్ నందు పౌరసన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని నిర్వహణ కమిటి అధ్యక్షుడు దాసోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కన్నెగంటి సత్యనారాయణ చారి , కన్వీనర్ పెందోట సోమ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషి, గ్రంధాలయంలో దాదాపు 2.5 లక్షల పుస్తకాలను ప్రజలకు ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రధాని మన్‌కి బాత్ వంటి మహత్తర కార్యక్రమంలో ప్రస్తావించడం, పద్మశ్రీ అవార్డు ప్రదానం చేయడం మన జిల్లా వాసికి దక్కిన గౌరమని ఇటువంటి వ్యక్తిని సన్మానించుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు.నల్లగొండ కూరెళ్ళ అభిమానుల, సాహిత్యల ప్రతినిధులు, కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

..ఏంఈవో రవి

**పెన్‌పహాడ్,6సెప్టెంబర్,ప్రభాతవార్త:** విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఎంఈవో నకిరేకంటి రవి, నోడల్ అధికారి వస్త్రం నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు సబ్జెక్టు మూల్యాంకనంపై ఉపాద్యాయులకు నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.తెలుగు సబ్జెక్ట్ ధారాళంగా చదవడం,రాయడం ,బోధన ప్రక్రియను పెంపొందించాలని ఉపాద్యాయులకు సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమలో వివిద పాఠశాలల తెలుగు సబ్జెక్ట్ ఉపాద్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:



మహిళలను సంఘటితం చేస్తూ, వారు ఆర్థిక స్వావలంబన సాధించుటే లక్ష్యంగా జిల్లా మహిళా సమాఖ్య పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తెలిపారు. శుక్రవారం జిల్లా మహిళా సమాఖ్య 7వ వార్షిక సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. వార్షిక సమావేశంలో పశు ఆధారిత జీవనోపాదుల పథకము, వ్యవసాయేతర జీవనోపాదులు, బ్యాంక్ లింకేజి, జిల్లా సమాఖ్య పాల్గొన్న సామాజిక కార్యక్రమాలు, 2024-2025 సంవత్సర కార్యాచరణ ప్రణాళిక, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ మొదలైన అంశాలపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 17 మండల సమాఖ్యల కలయికతో జిల్లా సమాఖ్యను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. సెర్ప్ కార్యక్రమాల అమలు ద్వారా జిల్లా స్థాయిలో నిరుపేద, పేద మహిళలను సంఘటితం చేస్తూ, వారు ఆర్థిక స్వావలంబన సాధించుటే లక్ష్యంగా జిల్లా సమాఖ్య పని చేస్తున్నదని, అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో అనుసంధానం చేయడానికి మహిళా సమాఖ్య ఒక వారధిగా ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టే ఆర్థిక భీమా, సాంఘిక భద్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నదన్నారు. జిల్లా సమాఖ్య అనేది మండల సమాఖ్యల మధ్య సమన్వయం పెంచడానికి, సమస్యలు పరిష్కార దిశగా, ఒకరికోసం అందరూ, అందరి కోసం ఒకరు సహకరించుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్నదని అన్నారు. జిల్లాలో 14846 చిన్న సంఘాలలో 1,56,573 మహిళా సభ్యులు ఉన్నారని తెలిపారు. మహిళల ఆర్థిక బలోపేతానికి చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాలలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని సూచించారు. మహిళా సమాఖ్యల ద్వారా ఉమ్మడి జీవనోపాదుల కార్యక్రమాలతో కొత్త పనులు గుర్తించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక ప్రధాన కార్యదర్శి సంతోషి, కోశాధికారి మౌనిక, అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, డీపీఎంలు, ఏపీఎంలు, సీబీఓ ఆడిటర్లు పాల్గొన్నారు.

# మోతీరామ్ తండాలో హెల్త్ క్యాంప్

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మోతీరాం తండా, గూగుల్ గుట్ట తండాలో పల్లె దవాఖాన సబ్ సెంటర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా ప్రబలుతున్న నేపథ్యంలో ఇట్టి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికి జ్వర సర్వేలు నిర్వహించి రక్తం నమూనాలను సేకరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ దయామని, ఎంపీహెచ్ఏ కరీంబి, ఆశా వర్కర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# వినాయకచవితి శుభాకాంక్షలు

## -ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



వినాయక చవితి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటన ద్వారా యావత్ తెలంగాణ ప్రజలకు, ఆలేరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ వినాయక నవరాత్రులను రాజకీయాలు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలన్నారు.

# అంగన్వాడీ-2 కేంద్రం ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు, డ్రై డే కార్యక్రమాలు

రాజాపేట ప్రభాతవార్త:



పోషణ మాసం సందర్భంగా రాజాపేట సెక్టర్‌లోని రాజాపేట-2 అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార వవారోత్సవాలు నిర్వహించారు. ఈ సమావేశంలో తాజా కూరగాయాలు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు, అంగన్వాడీ కంప్ఎద్రంలో ప్రతిరోజు తల్లులకు పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారము ప్రదర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ మడపతి పార్వతి మాట్లాడుతూ.. ప్రతిరోజు భోజనంతోపాటు మంచి చిరుధాన్యాలను, పాలు గుడ్డు గర్భిణీ స్త్రీలతో పాటు పిల్లలకు కూడా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త లక్ష్మీ ప్రసన్న ఆరు నెలలు పూర్తయిన ప్రతి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని మొదలు పెట్టి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతాన్ని తప్పకుండా తినిపించాలని, ప్రతి నెల బిడ్డకు అంగన్వాడీ కేంద్రంలో బరువు ఎత్తు చూపించాలని చెప్పారు. ఈ సమావేశంలో తల్లులు పిల్లలు పాల్గొన్నారు. సమావేశ అనంతరం గ్రామంలోని కొన్ని గృహాలను సందర్శించి డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి పరిసరాలలో నీటిని నిల్వ కాకుండా చూసుకోవాలని, మురికి కాల్వలో నీరు నిలవకుండా జాగ్రత్తలు వహించాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పార్వతి కోరారు.

# అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని రాజాపేట అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ మాసంలో సందర్భంగా శుక్రవారం బాలామృతం తినడం తినిపించడం వల్ల పిల్లలకి కలిగే పోషక విలువల గురించి రోజువారీగా దొరికే ఆకుకూరల గురించి వివరించారు. ఇందులో భాగంగా ఏఎన్ఎం అనిత సరైన సమయంలో పోషక విలువలు తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ముఖ్యంగా 60 సంవత్సరాలు నిండిన వారందరికీ బీసీజీ వ్యాక్సినేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లులు ఆశా కార్యకర్త కృష్ణ లీల పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర వస్తువుల సరఫరా

ప్రభాతవార్త, సూర్యాపేట:

తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు కాకవికలమైన ఖమ్మం నగరంలోని వరద బాధితులకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ స్త్రీల సమాజం అధ్యక్షురాలు పెదపంగు కవిత ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు వారం రోజులకు సరిపోను నిత్యవసర వంట సామాగ్రిని అందజేసేందుకు చర్చి నుండి ఖమ్మం నగరానికి తరలి వెళ్లారు. వంట సామాగ్రితో తరలి వెళ్తున్న వాహనాన్ని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి ఎం.ప్రభుదాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షుడు జాన్ సుమిత్ర, కోశాధికారి పి.హుబర్ట్, మర్రి పోలెనేస్, వల్దాస్ ఉపేందర్, శ్రీనివాస్, సెంటినరీ బాప్టిస్ట్ స్త్రీల సమాజం ఉపాధ్యక్షురాలు బొజ్జ విజయ్ సైమన్, కార్యదర్శి సువార్తం రత్నం తదితరులు పాల్గొన్నారు.



# వరద నష్టంపై కేంద్ర, రాష్ట్ర మంత్రులకు వివరించిన కలెక్టర్

ప్రభాతవార్త, సూర్యాపేట:

ఖమ్మం జిల్లా పాలేరులో వరద నష్టంపై రైతులతో సమీక్ష నిర్వహించేందుకు వచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హోమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు పాలేరులోని జవహర్ నవోదయ పాఠశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన ఛాయ చిత్ర ప్రదర్శన ద్వారా సూర్యాపేట జిల్లాలో వరద వల్ల జిల్లాలో ఇద్దరు మరణించారని, వారికి 5 లక్షల చొప్పున చెక్‌లను అందజేశామని, వరదతో నిరాశ్రయులైన ప్రజలకు ఇప్పటికి భోజనం ఏర్పాటు చేస్తున్నామని, నిత్యావసర సరుకులు అందజేశామని, పున్నరుద్దరణ పనులు వేగవంతంగా చేపట్టామని జిల్లా కలెక్టర్ కేంద్ర, రాష్ట్ర మంత్రులకు వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

మోత్కూర్ ప్రభాతవార్త:



విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతోపాటు వారికి సంస్కారాన్ని కూడా నేర్పే సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, యాదమ్మ దంపతులు తమ తండ్రి సూరోజు తిరుపతయ్య కుమారుడు రవికుమార్ స్మారకార్థం శుక్రవారం బుజిలాపురం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, రవి, కరుణాకర్, ఏ.భవాని, జి.వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ రాజీ సర్పంచ్ చేతరాసి అంజయ్య, రెడ్ క్రాస్ ప్రతినిధి జే.సుబ్రహ్మణ్య శర్మ, జహంగీర్, భాస్కరాచారి, యాదమ్మ, ఎం.మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలల్లో డిజెలకు అనుమతి లేదు

## - సిఐ జి.చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త)*

హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా నిర్వహించే పండుగ ఉత్సవాలలో డిజెలకు ఎలాంటి అనుమతులులేవని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో 40 మంది డిజె యజమానులు ఉండగా అందులో 15 మంది డిజె యజమానులను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించి తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. అనంతరం సిఐ చరమందరాజు మాట్లాడుతూ బైండోవర్ నిబంధనలు ఉల్లఘించిన వారికి జరిమానాతోపాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే ఉత్సవ కమిటి నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని పోలీస్ శాఖ అనుమతి పొందాలని అన్నారు. పండుగ వేళ ఊరేగింపు ఉత్సవాల్లో డిజెలు పెట్టవద్దని, అలా నిబంధనలు ఉల్లంఘించి పెడితే చట్టప్రకారం వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంలో కేసులు పెట్టడంతోపాటు డిజె బాక్సులను సీజ్ చేసి కోర్టుకు సరెండర్ చేస్తామని అన్నారు. ఈ విషయంలో పోలీస్ శాఖ ద్వారా అనుమతి పొందిన పత్రాలు, మంటపాల వద్ద ఉత్సవ కమిటి నిర్వాహకులు ఉంచాలని



అధికారులు తనిఖీకి వస్తే చూపించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి ఘర్షణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎవరైనా ఘర్షణలు, గొడవలు చేస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలుంటాయని తెలిపారు. నిమజ్జనం చేసేందుకు వెళ్లేటపుడు పోలీస్ శాఖ సూచించిన విధంగా నడుచుకొని కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని అన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## -నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రసిడెంట్ గుమ్మల మోహన్ రెడ్డి

*నల్లగొండ, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):*



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించడంతో పాటు సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ టౌన్ ప్రసిడెంట్ గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్‌క్లబ్ కమిటీ కార్యవర్గం శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి నల్లగొండ పట్టనంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించడం కోసం కృషి చేస్తామన్నారు. ప్రెస్‌క్లబ్ కోసం తాత్కాలిక భవనంతో పాటు స్థలాన్ని కేటాయించి అధునాతనమైన నూతన భవనాన్ని నిర్మించే వరకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు సంబంధించిన పలు విషయాలపై కులంకషంగా చర్చించి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో టీయుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, కోశాధికారి దండంపల్లి రవికుమార్, కమిటీ సభ్యులు జిల్లా యాదయ్య, మనే శోభన్‌బాబు, ఉబ్బని సైదులు, సల్వాది జానయ్య, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, దున్న ప్రేమ్‌కుమార్, వెంకన్న, ముచర్ల విజయ్, శ్రీనివాస్, పాలకూరి శేఖర్, నీలకంఠం మధు, సత్యం, నిమ్మల కోటి, ఓడపల్లి మధు, భాస్కర్, చంద్రశేఖర్, కలీం, సతీష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర సాధనతో క్రీడల్లో రాణించవచ్చు

## -ముగిసిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త*





నిరంతర సాధన వల్ల క్రీడలపై ఆసక్తి పెరిగి మంచి క్రీడాకారులుగా రాణించవచ్చని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపు డిస్సీ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్వర్యంలో నల్లగొండబ్యాడ్మింటన్ అసోసియేషన్, మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయిఅండర్-11 బాల బాలికల బ్యాడ్మింటన్ క్రీడల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనక్రీడల ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రశాంత్‌తో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి గెలుపుఓటములు సమానంగా తీసుకొని నమ్ముకున్న క్రీడలపై చిన్న నాటి నుండే ఆసక్తి పెంపొందించుకొని అందుకు అవసరమైన శిక్షణను,నిరంతర సాధనను చేస్తే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు. బాలికల డబుల్స్ విభాగంలో మెదక్ జిల్లాకు చెందిన కోరుకొండలోక్ష, నిమ్మస్వాన్వి, బాలుర డబుల్స్ విభాగంలో మెదక్ జిల్లాకు చెందిన ముసుకుల రిత్విక్‌రెడ్డి, రాపోలు హర్షిత్‌విజయ్‌లు విజేతలుగానిలిచారు. బాలుర సింగిల్స్ విభాగంలో మెదక్ జిల్లాకు చెందిన రిత్విక్‌రెడ్డి, బాలికల సింగిల్స్ విభాగంలో మెదక్ జిల్లాకు చెందిన నిమ్మస్వాని విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎంపిఓ సహాయ కార్యదర్శి బాలశెట్టి మధుబాబుగౌడ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అంజయ్య, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తోట రంగారావు, నవీన్‌కుమార్, మెంబర్ యువిఎన్ బాబు, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ, నేతి రాహుల్ సాంకృత్యాన్, పలు జిల్లాల కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్, మహిళా సాధికారత భవనాలు ప్రారంభం

## -ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం: ఎమ్మెల్యే కుంభం

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*



పట్టణంలోని 23వ వార్డు ఇందిరానగర్‌లో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం నిధుల నుండి నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్, సాధికారత భవనాలను శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2020 మున్సిపల్ ఎన్నికలలో ఈ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన పడిగెల రేణుక నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశారని, విద్యార్థుల కొరకు ఏజిఐ గ్లాస్ ఫ్యాక్టరీ సహకారంతో బోయవాడ ప్రభుత్వ పాఠశాలలో మోడల్ టాయిలెట్స్, వంటగది నిర్మాణం, డిజిటల్ క్లాస్ రూమ్ నిర్మించడం, ప్రధాన వీధులలో ఐమాక్స్ లైట్లు అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేశామని అన్నారు. మరికొద్ది రోజులలో ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇచ్చిన ఈ ప్రాంత ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి మీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. వార్డు మహిళలు మంచినీళ్ల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరగా నెల రోజుల లోపల మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, తంగళ్ళపల్లి రవికుమార్, వార్డు నాయకులు రవి వర్ధన్, మహిళలు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి

## - వాడ వాడలా ప్రత్యేక మంటపాల్లో నవరాత్రుల ఉత్సవాలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త*

గణపతి నవరాత్రి ఉత్సవాలను వీధి వీధినా నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేసుకున్నారు. ఈనెల 7న వినాయక చవితి సందర్భంగా నేరేడుచర్లమున్సిపాల్టీ, మండలంలో వాడ వాడలా నిర్వాహకులు ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి మామిడి తోరణాలతో, విద్యుత్ దీపాలతో, కాషాయ జెండాలతో అలంకరించి ముస్తాబు చేశారు. ఉత్సవాల నిర్వాహకులు విరాళాల సేకరణ, పూజలు చేయడానికి పూజారులను, భక్తులకు ప్రసాదాల పంపిణీ, బ్యాండ్ మేళం, అన్నదానాల నిర్వహణ, భక్తులను ఆహ్వానించడం తదితర ఏర్పాట్లలో నిమగ్నమైనారు. నేరేడుచర్ల నుండి పాలకీడు, గరిడేపల్లి పరిసర ప్రాంత మండలాల ప్రజలు వినాయకుడి విగ్రహాలను శుక్రవారం తరలిస్తున్నారు. పూజా సామాగ్రి విక్రయ దుకాణాలు, గణపతి విగ్రహాలు అమ్మే ప్రదేశాలు, పూలదుకాణాలు కోలాహలంగా ఉన్నాయి.నేరేడుచర్ల మున్సిపాల్టీ కేంద్రంగా స్థానిక హుజూర్‌నగర్ రోడ్డులో రాజస్థాన్‌కు చెందిన కళాకారుడు రాజారామ్‌తోపాటు పలువురు వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలు అమ్ముకాలకు సిద్ధం చేశారు. కళాకారుడు రాజారాం గత పది సంవత్సరాలుగా నేరేడుచర్ల పట్టణంలోనే



కుటుంబ సమేతంగా నివాసం ఏర్పరుచుకొని విగ్రహాలను తయారు చేస్తున్నాడు. ప్రతి ఏడాది ఆశించిన స్థాయిలో విక్రయాలు జరుగుతుండటంతో వృత్తిని కొనసాగిస్తున్నాడు. రాజస్థాన్, హైద్రాబాద్ తదితర ప్రాంతాల నుండి ముడి సరుకులు తీసుకు వచ్చి ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేసుకున్న గుడారంలో తయారీ కేంద్రం ఏర్పాటు చేసుకున్నారు. అతి చిన్న సైజు విగ్రహం నుండి 10, 12 అడుగుల విగ్రహాలను వివిధ ఆకృతులలో, ఆకర్షణీయమైన రంగులతో తయారు చేసి సిద్ధం చేశారు. ఈ సంవత్సరం సాగర్ కాలువ నుండి సాగు నీరు విడుదల కావడం, సమృద్ధిగా వర్షాలు కురవడంతో ప్రజలు గణపతి నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎరువుల విక్రయాలను పారదర్శకంగా చేపట్టాలి

## -మండల వ్యవసాయాధికారి సైదానాయక్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*



ఎరువుల డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రైతులకు జరిపే ఎరువుల విక్రయాలను ఈ పాస్ విధానంలోపారదర్శకంగా నిర్వహించాలని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలతో పాటు, స్థానిక ఫ్యాక్స్ను అకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల విక్రయాలపై అరా తీశారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ గరిష్ట ధరలకే ఎరువులను విక్రయించాలని అందుకు భిన్నంగా విక్రయాలు జరిపితే అవసరమైతే పిడియాక్ నమోదు చేస్తామన్నారు. అక్కడున్న రైతులతో మాట్లాడుతూ ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. యూరియాకు ఎలాంటి కొరత లేదని, డిమాండ్కు అనుగుణంగా సప్లయ్ ఉందని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించకుండా ఎరువుల క్రయ విక్రయాలనునిల్వలు బోర్డుపై విధిగా ప్రకటించాలన్నారు. రైతులు మోతాదుకు మించి యూరియాను వాడరాదన్నారు.




## నాగార్జునసాగర్ నీటి సమాచారం

*నాగార్జునసాగర్ 06 ప్రభాతవార్త*

ప్రస్తుత నీటి మట్టం 589.90 అడుగులు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 311.7462 టిఎంసిలు రైట్ కెనాల్ : 8490 క్యూసెక్కులు లెఫ్ట్ కెనాల్ : 3035 క్యూసెక్కులు ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల : 28339 క్యూసెక్కులుఎస్ఎల్బిసి ద్వారా నీటి విడుదల : 1800 క్యూసెక్కులుఇన్ ఫ్లో : 204064 క్యూసెక్కులుఔట్ ఫ్లో : 204064 క్యూసెక్కులు

## సబ్ కలెక్టర్ని సన్మానించిన సమాచారహక్కు కార్యకర్తలు

*మిర్యాలగూడ,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*



మిర్యాలగూడ సబ్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన నారాయణ్అమిత్ను శుక్రవారం మిర్యాలగూడ సమాచారహక్కు వికాస్ సమితి కార్యకర్తలుఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ మాట్లాడుతూ ప్రజల పౌర సేవలు అందించడంలో తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు పౌర సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపర్చాలని సమాచారహక్కు వికాస సమితి సభ్యులకు అయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ప్రెసిడెంట్ మహేశ్వరం సతీష్కుమార్, మిర్యాలగూడ మండల అధ్యక్షులు ఎండి కలీం, ఉపాధ్యక్షులు షేక్ సల్మాన్, ఉట్లపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పిన్నం యాదగిరి, చీదెళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషకాలతో కూడిన ఆకు కూరలను తీసుకోవాలి

### అంగన్వాడీ సూపర్వైజర్ రజిని

*వేములపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*



గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషకాలతో కూడిన ఆకు కూరలను ఎక్కువగా తీసుకోవాలని అంగన్వాడీసూపర్వైజర్ రజిని అన్నారు. శుక్రవారం దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండలం ఇటిక్యాల–2అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఆకు కూరలతో అత్యధిక పోషకాలు ఉంటాయని గర్భిణిలు, బాలింతలు ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆకు కూరలతో పాటు పప్పు దినుసులు, పండ్లు, బెల్లం, ఖర్జుర, మిల్లెట్స్, పాలు, కోడిగుడ్లు సకాలంలో తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారయణ, వెంకట్రెడ్డి, వెంకటేశ్వర్లు, తిరుపతి, అంగన్వాడీ టీచర్లు సుభద్ర, యాదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తా:

### - బ్యాడ్మింటన్ అధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*




జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, భవిష్యత్లో మరిన్ని రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను నిర్వహించేందుకు పాటుపడుతానని నూతనంగా ఎన్నికైన బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.ప్రశాంత్ అన్నారు. నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్టి.ప్రశాంత్, పి.నవీన్కుమార్లను నియమిస్తూ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ ఉత్తర్వులు జారీ చేసింది. మిర్యాలగూడలోని డిఎస్ఎఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధి యువిఎన్బాబు నూతన అధ్యక్ష కార్యదర్శులకు నియామకపత్రాన్నిఅందజేశారు. ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి తోట రంగారావు, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ, నేతి రాహుల్ సాంకృత్యాన్, పలువురు సీనియర్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు నూతన అధ్యక్ష, కార్యదర్శులను అభినందించారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలే మా లక్ష్యం

### -టీవీఎస్ డిఎం సునీల్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*

వినియోగదారులకు మెరుగైన సేవలే మా లక్ష్యమని టీవిఎస్ కంపెనీ మేనేజర్ సునీల్ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడ టీవిఎస్షోరూమ్ంలో టివిఎస్ 110సిసి జూపిటర్ వాహనాన్ని మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్బాబుయాదవ్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజర్ సునీల్మాట్లాడుతూ నూతన అవిష్కరణలతో టీవిఎస్ యాజమాన్యం అందిస్తున్న వివిధ రకాల ద్విచక్రవాహనాలను జీవితకాలం పెంచడంతో ఇంధన పొదుపు చర్యల భాగంగా పరిసరాల ప్రాంతాల వినియోగదారులు స్మార్ట్ వర్క్షాప్ సర్వీస్సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ ద్విచక్రవాహనం ఒక లీటర్ 55 నుండి 60 కిలోమీటర్ల వరకు మైలేజ్ వస్తుందన్నారు. కార్లలో ఉన్న సదుపాయాలు అన్ని ఈ వాహనంలోఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం అనిల్కుమార్,, సేల్స్ మేనేజర్ మురళీతో పాటు నాగయ్య, భాస్కర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సర్వేపల్లి రాధకృష్ణన్ జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శం కావాలి

### -ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ నాయక్

*వేములపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*



డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జీవితం పత్రి విధ్యార్థికి ఆదర్శం కావాలని రావులపెంట జెడ్పిహెచ్ఎస్ పధ్రానోపాధ్యాయుడు భూక్య లక్ష్మణ్నాయక్ అన్నారు. శుక్రవారంరావులపెంట పాఠశాలలో భౌతిక శాస్రం భోధించే ఉపాధ్యాయుడు మైనం క్రిష్ణయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నిక కావడంతో అతనిని సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాఠాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

### -మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్రాజు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త*



నార్కట్పల్లి–అద్దంకి హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్రాజుతెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణ పరిధిలోని వైజంక్షన్, నందిపాడ్, చిల్లాపురం, చింతపల్లి, ఈదులగూడ క్రాస్ రోడ్ల వద్దప్రమాదకర కూడళ్లను పరిశీలించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రవాణా, పోలీస్, హైవే అథారిటీలతో జాయింట్ పరిశీలన చేసి తగు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సిఐ నాగార్జున, ట్రాఫిక్ ఎస్ఐబండి మోహన్బాబుయాదవ్, హైవే అథారిటీ ఇంజనీర్స్, మోటర్ వెహికల్ఇన్స్పెక్టర్, అర్అంబి జెఇ తదితరులు పాల్గొన్నారు.

# జ్వర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

## వైద్యాధికారి డా.శంకర్

త్రిపురారం,6సెప్టెంబర్,ప్రభాతవార్త: ప్రస్తుత వాతావణ పరిస్థితుల దృష్ట్యా గ్రామాలలో ప్రబలుతున్న విష జ్వరాల నియంత్రణకు వైద్యారోగ్యశాఖ సమర్థవంతంగా ,పారదర్శంగా చేపట్టాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఆర్.శంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే సందర్భంగా వైద్యానికి సిబ్బంది,ఆశా కార్యకర్తలతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 6 ఉప కేంద్రాలోల పల్లె వైద్యులు,వైద్యారోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి జ్వర సర్వే నిర్వహించి జ్వర పీడితుల వివరాలను సేకరించాలన్నారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిసరాల,వ్యక్తిగత పరిశుభ్రత,పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులను సమన్వయం చేసుకుంటూ ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించి మురుగు కాల్వల్లో బ్లీచింగ్,ఫాగింగ్ చేయిస్తూ ఉండాలని అన్నారు. సీజనల్



అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు చేపట్టి వారికి మందులు అందించడంతో పాటు జ్వర తీవ్రత అధికంగా ఉంటే రక్త నమూనాలను సేకరించాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో సిహెచ్ఓ మాతంగి వెంకటయ్య, సూపర్వైజర్ కమలమ్మ,గోపాల్‌రెడ్డి ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వేను వేగవంతంగా చేపట్టాలి

### ఏడిఏ వెంకట రవీందర్

త్రిపురారం,6సెప్టెంబర్,ప్రభాతవార్త:




రైతు రుణమాఫీలో భాగంగా రేషన్ కార్డులేని రైతుల వివరాల సేకరణలో చేపట్టే కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వేను వేగవంతం చేయాలని హాలియా వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట రవీందర్ అన్నారు.శుక్రవారం స్థానిక రైతు వేదికలో కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే యాప్ నమోదులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 4 వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని 1827 మంది రేషన్ కార్డులేని కుటుంబాలలో ఇప్పటివరకు 580 మంది మాత్రమే కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వేను ధ్రువీకరణ పత్రాలను అందజేశారని,మిగిలిన కుటుంబాల నిర్ధారిత సర్వే షెడ్యూల్ ప్రకారం ఆయా రెవెన్యూ గ్రామాలను సందర్శించి ధ్రువీకరణ పత్రాలను స్వీకరిచండంతోపాటు యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్ స్వాతి, నాగరాజు,తనూజ,రజిత,తదితరులు ఉన్నారు.

## సంపద వనాలు పరిశీలించిన ప్లాంటేషన్ అడిట్ టీం

పెద్దవూర, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశాల ప్రకారం ప్లాంటేషన్ అడిట్ టీమ్ హెచ్‌డబ్ల్యూఓస్ బాలకృష్ణ, రమేష్ చలకుర్తిలోని వనమహోత్సవంగా భాగంగా సంపద వనాలు, అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలను శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో శానిటేషన్‌ల భాగంగా పిచ్చి మొక్కలు తొలగించుట, దోమల నివారణకు ఫాగింగ్ చేయుట, దోమల పిచికారి చేయడం, బ్లీచింగ్ చేయుట తాగునీటి ట్యాంక్ శుభ్రపర్చుట, జ్వరాలు రాకుండా జాగ్రత్త తీసుకొనుట గురించి పంచాయతీ కార్యదర్శి నుండి వివరాలు తీసుకున్నారు. తదుపరి గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలన చేశారు. ఎంపీడీవో మొక్కల సంరక్షణ, శానిటేషన్ నిర్వహణ సరిగ్గా చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించనైనది. సంపద వనాలల్లో పశువులు సంచరించకుండా సంచరించినట్లయిటే జరిమాన విధించబడునని తెలియజేస్తూ డప్పు చాటింపు చేయించుటకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కొండయ్య, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రాము పాల్గొన్నారు.

# బైరు మల్లయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలి

### -4వ వర్ధంతి సభలో సీపీఎం నేతలు

నల్లగొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ రైతంగా పోరాట యోధులు సీపీఎం సీనియర్ నాయకులు బైరు మల్లయ ్య స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి అయిలయ్య, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం 4వ వర్ధంతి నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమ ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేయడంతో పోటీపడుతున్నాయని విమర్శించారు. బాజాపా కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు, ఇండియా పేరును భారత్ మార్చడమంటే సంఘ్ పరివార్ శక్తుల ఎజెండాను ము ందుకు తీసుకవచ్చి ప్రజలపై బలవ తంగా రుద్దుతున్నారని విమరి ్శంచారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడటంలో రాష్ట్ర ప్రభుత్వం మెత కవైఖరిని ప్రదరి ్శస్తున్నదని విమర్శించారు. బైరి మల్లయ్య చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి నిలకడగా పార్టీ కోసం పనిచేశారని గుర్తు చేశారు. వారు గీత కార్మికుల సమస్యలపై కాకుండా వ ్యవసాయ కార్మికులు, రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఫలితాలు సాధించారని చెప్పారు. నాటి నకిరేకల్ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి సహకారంతో పేదలకు భూములు పంచడంలో, ఇండ్ల స్థలాలను పంపిణీలో కీలక పాత్ర పోషించారు. గీసే వాడికే చెట్టు కావాలని అనేక పోరాటాలు సాధించారన్నారు. అబ్కారీ శాఖ వేధింపులకు




వ్యతిరేకంగా గీత కార్మికులు సమీకరించి అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా ఐక్యంగా ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల శంకరయ్య, మహ్మద్ సలీం, పి.నరి ్స రెడ్డి, దండపల్లి సత్తయ , పామనగుండ్ల అచ్చాలు, కొండ వెంకన్న, నలుపరాజు సైదులు, బీమగాని గణేష్, బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## .టిపిసిసి చీఫ్‌గా మహేష్‌కమార్ గౌడ్ నియామకంపట్ల హర్షం వ్యక్తం

నూతనకల్,6సెప్టెంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ పిసిసి చీఫ్‌గా మహేష్ కమార్ గౌడ్‌ను నియమి ంచడంపట్ల హర్షం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోనుకూరి సైదులు గౌడ్ శుక్రవారం స్వీట్లు పంపిని చేసి తన ఆనందాన్ని పార్టీ నాయ కులు,కా ర్యకర్తలతో పంచుకున్నారు.ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీఅని,ఇక్కడ అందరికీ సమ న్యాయం జరుగుతుందని అన్నారు.అ ధిష్టానం ఎల్లప్పుడూ సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆ క్రమంలోనే మహేష్‌కుమార్‌గౌడ్‌ను పిసిసి చీఫ్‌గా నియమించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా సైదులుగౌడ్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కుంట చంద్రారెడ్డి,నాయకులు పాల్వాయి పరశురాములు ,పాల్వాయి సూరయ్య, ఎనగందుల సోమయ్య, సైరెడ్డి ఆదిరెడ్డి, పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువు కట్టను పరిశీలించిన మండల అధికారులు

నూతనకల్,6సెప్టెంబర్,ప్రభాతవార్త:



ఇటీవల ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షాల కారనంగా మండల కేంద్రంలోని తుమ్మల చెరువుకట్ట తెగిపోతుందని వెంటనే మరమ్మత్తులు చేయించాలని మండల కేంద్రంలోనుండి కలెక్టర్ కార్యాలయానికి చరవాణిలో సమాచారం అందగా,కలెక్టర్ వెంటనే స్పందించి మండల అభివృద్ధి అధికారికి ఆదేశాలు జారీ చేయడంతో,మండల అభివృద్ధి అధికాఇర సునీత, ఇరిగేషన్ డిఈ హరికృష్ణలు తుమ్మల చెరువు కట్టను శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్ట సరిగానే ఉన్నదని,ఎక్కడా తెగిపోలేదని ,చివరి భాగంలో కొంత మేరకు వర్ష ప్రభావానికి మట్టి కొట్టుకుపోయిందని తెలిపారు.ఆ ప్రదేశంలో వెంటనే మట్టి పోయించి లెవెల్ చేయించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## యుడైస్ ప్లస్‌పై అవగాహన కార్యక్రమం

పెద్దవూర, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



యుడైస్ ప్లస్‌పై అవగాహన కార్యక్రమంలో శుక్రవారం మండల కేంద్ర ంలో నిర్వహించారు. వ ండల నోడల్ అధికారి శేషు,వ ండల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, కేజీబీవీ, మినీగురుకుల పా ఠశాల, అ్రవమ, టీజీడబ్ల్యూఆ ర్ఎస్, ప్రైవేట్ పాఠశాలల ప్రధ ానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్‌లో ఏ విధం గా నమోదు చేయాలి అనే అంశంపై క్లుప్తంగా తెలిపారు.

# రోగులకు ఎల్లప్పుడూ వైద్యులు అందుబాటులో ఉండాలి

<u>ఆలేరు ప్రభాతవార్త:</u>

ప్రజలకు రోగులకు వైద్యులు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండాగే సూచించారు. శుక్రవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శిస్తూ ఆసుపత్రిలో అవసరమయ్యే సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వం దృష్టికి ఎందుకి తీసుకురాలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యంపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు. ప్రస్తుతం డయాలసిస్ కేంద్రంలో ఉన్న బెడ్ల కంటే ఎక్కువ బెడ్లను ఏర్పాటుకు కృషిచేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో అవసరమయ్యే మెడిసిన్‌ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలని, ల్యాబ్, ఎక్స్ రే, మెడిసిన్, కావాల్సిన స్టాఫ్‌కి సంబంధించిన వివరాలను అందించాలని సూపర్ ఇండెంట్ స్వప్న రాథోడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు



ఆడేం సంజీవ రెడ్డి, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, ముదిగొండ శ్రీకాంత్, పొరల సత్తిష్, అంగడి ఆంజనేయులు, పర్రె రమేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

### -పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ పాటించాలి

<u>భువనగిరి రూరల్,ప్రభాతవార్త:</u>

వినాయక చవితి పర్వదినం సందర్భంగా శుక్రవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, డైమండ్ స్టార్ కేసీజీఎఫ్ ఇరుకుల రామకృష్ణలు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ పాటించి మట్టితో తయారుచేసిన గణపతి విగ్రహాలను పూజించాలని అన్నారు. వాసవి క్లబ్ తరపు నుండి గత 20 సంవత్సరాలుగా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో



అధ్యక్షులు ఆకుల రమేష్, ప్రధాన కార్యదర్శి బిజ్జాల మహేష్, కోశాధికారి కటకం కృష్ణ, గ్రామ కమిటీ చైర్మన్ వాస నర్సింగరావు, రీజియన్ చైర్మన్ మంచాల ప్రభాకర్, సెక్రటరీ పాలకుర్తి వేణుమాధవ్, చీకటిమల్ల రాములు, మంచికంటి రవి, చందా మహేందర్, పసుపునూరి నాగభూషణం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మలి దశ తెలంగాణ ఉద్యమ నేత జిట్ట బాలకృష్ణారెడ్డికి ఘన నివాళ్లు

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>



మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్ట బాలకృష్ణారెడ్డి ఆనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందగా వలిగొండ పట్టణ కేంద్రంలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా, జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన అభిమానులు భువనగిరి జరిగే ఆయన అంత్యక్రియలకు భారీగా తరలివెళ్లారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడీఎఫ్ బియ్యం పట్టివేత

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>

రాజాపేట మండలం నుండి సుమారు 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా శుక్రవారం సాయంత్రం ఎస్ఓటీ పోలీసులు పట్టుకొని స్థానిక పోలీస్ స్టేసన్‌లో అప్పగించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## మహిళా శక్తి హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

<u>భువనగిరి రూరల్,ప్రభాతవార్త:</u>



భువనగిరి పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన హోటల్‌ను శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అభివృద్ధి చెందాలని, వారికోసం తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకర విషయమని అన్నారు. బ్యాంకు ఆఫ్ ఇండియా వారు రూ.4,80,000 ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు దివ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటానని తెలిపారు. మగవారికి దీటుగా ఆడవాళ్లు వాణిజ్య రంగంలో రాణించడానికి గొప్ప అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ రామాంజనేయులు, కొత్త బాలరాజు, కుక్కదువు సోమయ్య, బ్యాంకు మేనేజర్ మహేష్, గ్యాస్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట సెక్టర్‌లో పోషణ మాసం కార్యక్రమం

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>



రాజాపేట సెక్టర్‌లోని పోషణ మాసం సందర్భంగా రేణికుంట, బేగంపేట, నర్సాపూర్, పావ ుకుంట, నమిల, మల్లగూడెం, బసంతాపురం, కాల్వపల్లి, చల్లూరు గ్రామాలలో తల్లుల సమావేశాలు ఏర్పాటు చేసి శుక్రవారం మహా సభను జరిపారు. ఈ మహాసభలో తల్లులకు పౌష్టికాహారంపై చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

యాద్రాద్రి భువనగిరి వార్త

## పర్యావరణ రహిత మట్టి విగ్రహాలను పూజిద్దాం

<u>ఆలేరు ప్రభాతవార్త:</u>



పర్యావరణ రహిత మట్టి విగ్రహాలను పూజిద్దామని ఐపీఎఫ్ చైర్మన్ అంజయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని సిల్క్ నగర్, మార్కండేయ నగర్, మెయిన్ రోడ్ ఆవరణలో ఉచిత మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1300 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, పట్టణ పద్మశాలి సంఘం ఆలేరు ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్, పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు మెరుగు కృష్ణ, కార్యవర్గ సభ్యులు భేతి శ్రీనివాస్, బేతి సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

<u>భువనగిరి ప్రభాతవార్త:</u>



జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రైతు బజార్లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ పాల్గొని ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి గణపతులను పూజిద్దామని, పర్యావరణహితానికి మన వంతు సహకారం అందిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, కుమ్మరి శాలివాహన సంఘం మాస్టర్ ట్రైనర్ సిహెచ్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార వంటలు తయారీపై అవగాహన

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>

రాజాపేట మండలం కుర్రారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ స్వప్న శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. చిరు ధాన్యాలు కూరగాయాలతో బొందుగుల సెక్టార్ పరిధిలో కుర్రారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా డ్రైడే కార్యక్రమం బాలామృతం బాలామృతం, చిరుధాన్యాలు కూరగాయలతో వివిధ రకాల ఆహార పదార్థాలు చేసే విధానం తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్, ఏఎన్ఎం మాధవి, అంగన్వాడీ టీచర్ స్వప్న, ఆశా స్వరూప, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీతలు పాల్గొన్నారు.



# మెరుగైన సమాజ నిర్మాణం ఉపాధ్యాయులతోనే సాధ్యం



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

దేశంలో మెరుగైన సమాజ నిర్మాణం ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం హుజూ ర్‌నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు హుజూర్‌నగర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న దళిత ఉపాధ్యాయులను ఆయన ఘనంగా సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి భారత పౌరులను ఉన్నత విద్యావంతులుగా, మేధావులుగా మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉందన్నారు. నైతిక విలువలు, సామాజిక స్పృహతో విద్యాబోధన చేస్తూ ఎంతో మందిని తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మాతంగి ప్రభాకర్, ఉపాధ్యాయులు కస్తాల సునీల్, నం దిపాటి సైదులు, శ్రీదేవి, మీసాల జనార్ధన్, ఎడవెల్లి వీరబాబు, సీతారాములమ్మ, ప్రసాద్, వినయ్, జయమ్మ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పండుగ రోజు పూజిద్దాం

## - పర్యావరణం కాపాడటం అందరి బాధ్యత

## - సిఐ జి.చరమందరాజు



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మట్టి వినాయకులను పండుగ రోజు పూజిస్తూ పర్యావరణానికి హాని కలిగించకుండా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. శుక్రవారం ఓపెన్ ఐస్ సొసైటి ఆధ్వర్యంలో 100 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్, ఇతర రసాయనాలతో తయారు చేసిన పెద్ద పెద్ద వినాయక విగ్రహాల వల్ల అవి నిమజ్జనం చేసేటప్పుడు నీళ్లు కలుషితమై జలచరాలు చనిపోవడమే కాకుండా అలాంటి నీటి వల్ల చర్మ, క్యాన్సర్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెరిగి పర్యావరణం పరిరక్షణకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ ఐస్ సొసైటి ప్రధాన కార్యదర్శి సులువ శ్రీనివాస్, కానిస్టేబుల్ చిలకరాజు సతీష్, సొసైటి సభ్యులు శ్రీనివాసరెడ్డి, చందు, కృష్ణ, లక్ష్మణ్, మురళి, శ్రీనివాస్, రవి, సంపత్, చంటి, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే పిల్లలలో శారీరక, మానసిక ఎదుగుదల



**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించడం ద్వారా వారిలో శారీరక, మానసిక ఎదుగుదల పెరుగుతుందని సిడిపివో వెంకటలక్ష్మి అన్నారు. శు క్రవారం హుజుర్‌నగర్ పట్టణంలోని అంగన్వాడి కేంద్రం -2లో పౌష్టికాహారోత్సవాల సంబరాలల్లో భాగంగా వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు, పిల్లల తల్లులకు, గర్భిణీలకు పౌష్టికాహార ఆవశ్యకతను చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడిల ద్వారా ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ పేద, మధ్య తరగతి చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ పూర్వ ప్రాథమిక విద్యను నేర్పుతున్నారని తెలిపారు. మంచి ఆరోగ్యం కావాలంటే పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని అలాగే మంచి ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిచ్చే అవకాశం ఉందని స్థానిక గర్భిణీ స్త్రీలకు, మహిళలకు వివరించారు. ఈ కార్య క్రమంలో సూపర్‌వైజర్ సోమమ్మ, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ రాజేష్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు నసీమా బేగం, ఆర్‌పి హేమలత, వరలక్ష్మి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**నేరేడుచర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి చొరవతో అనారోగ్యంకారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందిన నేరేడుచర్ల మండలం లాల్ లక్ష్మిపురం గ్రామానికి చెందిన గొడ్డేటి యల్లమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.45,000ల చెకును బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బాల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పార్ధనబోయిన విజయ్‌కుమార్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పల్లెపంగ వీరబాబు, మండల కోశాధికారి గొడ్డేటి పవన్‌కుమార్, నందిపాటి హిందుజ, సీనియర్ నాయకులు బైరెడ్డి బక్కిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రద్ధగా పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చు

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

**మేళ్లచెరువు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



మండలంలోని రేవూరు గ్రామంలో శు క్రవారం జరిగిన డ్రై డే కార్య క్రమాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ శ్రద్దగా వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాల పరిశుభ్రత, మురికి కాలువలు, గ్రామ పరిశుభ్రతను పాటిస్తే అన్నిరకాల సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చునిఅన్నా రు. గ్రామంలోని అన్నిపురవీధుల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం కార్య క్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

# మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే అందరు మట్టి గణపతిని పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని విన్నపం- ఒక పోరాటం వ్యవస్థాపక అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలను పూజల కోసం వాడి వాటిని నదుల్లో, కాలువల్లో నిమజ్జనం చేయడం వల్ల నీళ్లు కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుందని దీనివల్ల సమాజ మనుగడకు ఇబ్బందులు తప్పవని ప్రతి ఒక రు అవగాహనతో మట్టిగణపతులను ఈ పండుగ వేళ పూజల కోసం వాడి పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని ఆమె కోరారు.

# అతిది అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

**హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరం కోసం కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్ సబ్జెక్ట్ అధ్యాపక పోస్టుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో శుక్రవారం కోరారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేయడానికి ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శా తం మార్కులు, బిసి, ఓసి అభ్యర్థులు 55 శాతం మార్కులతో సంబంధిత సబ్జెక్ట్‌లో పిజి డిగ్రీని కలిగి ఉండాలని తెలిపారు. బోధన అనుభవంతోపాటు నెట్, సె ట్, పిహెచ్‌డి వంటి అదనపు అర్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 10లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# కొణతం దిలీప్ అరెస్ట్ అమానుషం

## -నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి

**నేరేడుచర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సుమారు 10 సంవత్సరాలు బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర డిజిటల్ మీడియా డైరెక్టర్‌గా నిబద్ధతతో పని చేస్తున్న తెలంగాణవాది కొణతం దిలీప్‌ను అక్రమ ంగా అదుపులోకి తీసుకోవడం అమానుషమని హుజూర్‌నగర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు అన్నారు. ఆయన శు క్రవారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నకిలీ వార్తలు సృష్టించి తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా కొన్ని మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానల్స్‌పై ఫేక్ న్యూస్ వ్యాప్తిని నిరోధించడానికి ఒ క ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌నునెలకొల్పి వేలాది ఫేక్ న్యూస్‌కు అడ్డుకట్ట వేస్తున్నాడనే నెపంతో, ప్రజా పాలన ముసుగులో గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ పాలన పనితీరుపై, తనదైన శైలితో ప్రజలను జాగృతం చేస్తూ, ఇచ్చిన హామీలు, చేస్తున్న ప్రచార ఆర్భాటాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నాడనే అక్కసుతో ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టడం అప్రజాస్వామికమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ఎల్.నాగార్జున, సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, నాగులవంచ వాసు, ఇంజమూరి శంకర్, కొత్త నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

## మండలపాల వద్ద అసాంఘీక కార్యక్రమాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు

## డిజెలకు అనుమతి తప్పనిసరి

తిరుమలగిరి 06 ప్రభాతవార్త

నేటి నుంచి జరగనున్న గణపతి నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ సురేష్ శుక్రవారం తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు మండపాల వద్ద చాలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే మండపాల వద్ద ఏర్పాటు చేసే లైట్లకు సంబంధించి విద్యుత్ తీగలు సరిగా ఉండేలా చూసుకోవాలని వర్షాకాలం కావడంతో ముఖ్యంగా విద్యుత్ విషయంలో సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సలహాలు తీసుకుంటూ జాగ్రత్తగా విద్యుత్ సరఫరా చూసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు రాత్రి సమయంలో ఇద్దరు ముగ్గురు నిర్వాహకులు ఉండాలని ఆయన అన్నారు. ఎవరు లేనట్లయితే అర్ధరాత్రి వేళ ఏవైనా జంతువులు వచ్చి లడ్డును, సామాగ్రిని పాడు చేసే అవకాశం ఉంటుందన్నారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మరాదని ఏదైనా సమస్య ఉన్న లేక సమాచారం కావాలన్న వెంటనే పోలీసు అధికారులను సంప్రదించాలన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద ఉండే యువకులు అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జనం సంద ర్భంగా పోలీసు అధికారుల సూచనల మేరకు నిమజ్జనం చేయాలని ఆయన సూచించారు. డిజెలకు అనుమతి తీసుకోవాలని లేని యెడల డిజెలు పెట్టనివ్వమన్నారు. అనుమతులు లేకుండా డిజెలు పెడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. గ్రామాలలో సమస్యాత్మకమైన గ్రామాలు ఉంటే పోలీసు వారితో సహకరిస్తూ సమాచారం అందించాలని గ్రామస్తులను ఆయన కోరారు.







# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన తుంగతుర్తి ఎమ్మెల్యే

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ శుక్రవారం కలిసారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇండస్ట్రీయల్ పార్క్ కారిడార్‌ను త్వరగా ప్రారంభించి విద్యార్థుల భవిష్యత్తు కోసం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా క్రొత్త పరిశ్రమలు నెలకొల్పేలా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పెట్టుకునేలా ప్రోత్సహించాలని కోరారు.

# తెలంగాణ నూతన పిసిసి అధ్యక్షుడిని కలిసిన కుంభం సతీష్

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



తెలంగాణ నూతన పిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను విద్యార్థి నాయకుడు కుంభం సతీష్ శుక్రవారం నాడు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఆకాల వర్షానికి పెసర పంట నష్టపోయిన రైతు

నాగారం 06 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా ఆవాసం విజయనగర్ కాలనీకి చెందిన రైతు గుంటకండ్ల సంజీవరెడ్డి తనుకున్న రెండు ఎకరాలలో సాగు చేసిన పెసర పంట చేతికందే సమయానికి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెసర చేను నేలకొరిగి పూర్తిగా నష్టపోయారు. సుమారు 12 క్వింటాల పెసర్లు మట్టిలో కలిసిపోయాయని రైతు ఆవేదన చెందాడు. ప్రభుత్వం గుర్తించి నష్టపరిహారం అందజేయాలని ఆయన కోరారు.

# మోత్కూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగరాజు

మోత్కూర్ ప్రభాతవార్త:

నూతనంగా మోత్కూర్ పోలీస్ స్టేషన్‌కు ఎస్సై నాగరాజు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువాతో సన్మానం చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్‌భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, జిల్లా నాయకులు కొండ సోమంల్లు, మర్రి అనిల్, డబ్బేటి శైలజ, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, ఎంపీటీసీ పానుగుల్ల విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం తీరనిలోటు



మోత్కూర్ ప్రభాతవార్త:

మలిదశ తెలంగాణ ఉద్యమకారులు జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మోత్కూర్‌లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, స్థానిక బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు పురుగుల కృష్ణ, అల్లె యాదయ్య, రెవెల్లి రవి ప్రసాద్, ఇటికాల రాజు, సిహెచ్.ముత్తయ్య, అంయ్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై కొరడా జులిపించిన ఎక్సైజ్ అధికారులు

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూరు ఎక్సైజ్ శాఖ పరిధిలోని అడ్డగూడూరు మండలం మానేకుంట గ్రామంలో బెల్ట్ షాప్‌పై దాడి చేసి అక్రమంగా నిలువ ఉంచిన మధ్యమాన్ని స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసినట్లు మోత్కూర్ ఎక్సైజ్ సర్కిల్ కే.రవిచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. గత రెండు మూడు రోజుల నుండి బెల్టు షాపులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై మోత్కూరు మండలం పరిధిలోని ఒక కేసు, వలిగొండ మండల పరిధిలోని ఒక కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం అడ్డగూడూరు మండలం మానేకుంట గ్రామంలో ఆకస్మికంగా దాడి చేసి బెల్ట్ సాప్ నిర్వహిస్తున్న వ్యక్తిపై అక్రమంగా నిల్వవించిన మద్యన్ని స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వినోద్ సింగ్, రెహమాన్, వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా నిరంజన్ బాధ్యతలు స్వీకరణ

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మండల ఎంపీడీఒగా ఎండి.నిరంజన్ వలి శుక్రవారం బాధ్యత స్వీకరించారు. గతంలో ఆయన వలిగొండ మండలం ఎంపీడీవోగా పనిచేశారు



# మట్టి విగ్రహాల పంపిణీ

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



్లతిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో వినాయక మట్టి విగ్రహాలను చైర్మెన్ శాగంటి అనసూయ రాములు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

తిరుమలగిరి 06 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ విమల మాట్లాడుతూ ఆరోగ్యం అనగా మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా బాగుండడమే ఆరోగ్యం అని చెప్పారు. విద్యార్థులు మానసికంగా ఆందోళన చెందకుండా యోగా, ధ్యానం లాంటివి చేయాలని చెప్పారు. యుక్త వయసులో ఏలాంటి మానసిక ఆందోళనకు గురి కావద్దని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ యువత మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాల బారిన పడకుండా సత్ప్రవర్తనతో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కలమ్మ, బేబి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మహేష్‌కుమార్‌గౌడ్ ఎంపికపై హర్షం

*కట్టంగూర్, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్‌గౌడ్‌ని ఏఐసీసీ నియమించిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణి చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈసంద ర్భంగా యన్‌యస్‌యుఐ నాయకులు కొమ్మనబోయిన సైదులుయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిజమైన కాంగ్రెస్ పార్టీ నిబద్ధత గల వ్యక్తి కి పదవి ఇవ్వడం చాలా మంచి పరిణామం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆసిఫ్ నగర్ కాల్వ ద్వారా చెరువులు కుంటలు నింపాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి**



**కట్టంగూర్, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త** ఆసిఫ్ నగర్ కాల్వ ద్వారా కట్టంగూర్ మండలంలోని వివిధ గ్రామాల చెరువులను, కుంటలు ను నింపాలని సిపిఎం రాష్ట్ర సభ్యుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కట్టంగూరు మండల కేంద్రంలోని స్మారక భవనంలో నిర్వహించిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 1905 నిజాంకాలం వారు నిర్మించారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా కాలువ మొత్తం పూర్తిగా పూడికతో చెత్త చెదడంతో నిండిపోయిందన్నారు. దీంతో వివిధ గ్రామాలకు వెళ్లే వాటర్ వెళ్లకపోవడంతో చెరువులు కుంటలు పూర్తిగా ఎండి పోతున్నాయన్నారు. దీంతో పంటలు పండక రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఆసిఫ్‌నగర్ కాలు ద్వారా మండలంలోని రెండు పాయల ద్వారా 14 గ్రామాలు పది చెరువులు నిండుతాయన్నారు. సుమారు 4000 ఎకరాలు సాగు చేసుకోవచ్చన్నారు దీంతో అనేకసార్లు రైతులు ప్రజా సంఘాలు అధికారులకు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందించిన నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక మంత్రి స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రత్యేకమైన నిధులు కేటాయించి ఆసిఫ్‌నగర్ కాలవను పూర్తిగా ఉపయోగ పడే విధంగా పూడిక చెత్త చెదారని తొలగించి మండలంలోని అన్ని గ్రామాల చెరువులను కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ తరపున ప్రజా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు,పార్టీ మండల కమిటీ సభ్యులు కక్కిరేణి రామస్వామి, ఊట్కూరు యాదయ్య, కట్ట బక్కయ్య, జాల రమేష్, గడగోజు రవీంద్రచారి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చౌల్లరామారం అంగన్‌వాడి కేంద్రం-1లో పోషణ మాసంలో భాగంగా శుక్రవారం ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో జోత్స్న హాజరై మాట్లాడారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు, ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చేపడుతున్న ఒక గొప్ప కార్యక్రమామని అన్నారు. పోషణ మాసం కార్యక్రమాలు సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు జరుగనున్నాయని ఆమె తెలిపారు. తాజా కూరగాయాలు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు, పరిసరాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్వాడీలో అందించే బాలమృతంను పిల్లలకు ఏ వయసులో ఎంత మోతాదులో అందించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాధురమ్మ, ఏఎన్‌ఎంలు జ్యోతి, లలిత నిరీక్షణ, కవిత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రంపపుపొట్టు పరిశ్రమలో విద్యుదాఘాతం







**రూ. 2కోట్ల మేర ఆస్తి నష్టం.**
**మంటల్లో కాలిపోయిన మూడు డిసిఎంలు..**
**యంత్రాలు,రంపపుపొట్టు,రేకులషెడ్డు దగ్ధం..**
**మంటలను ఆర్పిన ఫైర్ ఇంజన్లు..**
**సంఘటనస్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే వీరేశం**
**లబోదిబోమంటున్న బాధిత కుటుంబాలు..**

**కట్టంగూర్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త** విద్యుదాఘాతంతో రంపపు పొట్టు పరిశ్రమ దగ్ధమై రూ. 2కోట్ల మేర ఆస్తినష్టం సంభవించిన విషాద సంఘటన శుక్రవారం నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలకేంద్రంలోని మిరసాహెబ్ గూడెం గ్రామానికి వెళ్లే దారిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాల ప్రకారం కట్టంగూర్ మండలకేంద్రానికి చెందిన చెరుకు రమేష్, చెరుకు నాగరాజులు ఇరువురు సోదరులు తమ తల్లి సాయమ్మ ట్రేడర్స్ పేరుతో 2019లో రంపపుపొట్టు పరిశ్రమను స్థాపించారు. రోజు మాదిరిగానే పరిశ్రమ వద్ద పనులు ముగించుకొని గురువారం రాత్రి పదిగంటల సమయంలో తమకువున్న మూడు డీసీఎంలను లోడ్ చేసి వర్షానికి తడవకుండా ఉండేందుకు షెడ్లో పెట్టి తాళం వేసి వెళ్లారు. గురువారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంలో మంటలు లేవటంతో షెడ్డులోని రంపపు పొట్టుకు మంటలు అంటుకున్నాయి. పక్కషెడ్ ఓనర్ సమాచారం ఇవ్వటంతో అన్నదమ్ములు శుక్రవారం ఉదయం ఐదు గంటలకు పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. అప్పటికే దట్టమైన మంటలు అలముకోవటంతో లోనికి వెళ్లే పరిస్థితి చేజారిపోయింది. విషయం తెలుసుకున్న నల్లగొండ, నకిరేకల్ ఫైరింజన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. షెడ్డుకు ఉన్న షటర్లను ధ్వంసం చేసి షెడ్లో ఉన్నమూడు శ్రీసీఎం వాహనాలను బయటకు తీశారు. ఈప్రమాదంలో రూ. 35లక్షల విలువ చేసే యంత్రాలు, రూ. 66లక్షల విలువ చేసే మూడు డిసిఎం వాహనాలు, రూ. 50లక్షలు విలువ చేసే రేకులషెడ్లు, రూ. 36లక్షల విలువ చేసే రంపపుపొట్టు మంటల్లో కలిసిపోయాయి. దాదాపు మొత్తం రూ. 2కోట్ల మేర ఆస్తినష్టం సంభవించింది. కాగా బాధిత కుటుంబాలు విలపిస్తున్న పలువురిని బాధిస్తోంది. ఫైరింజన్ సిబ్బంది, రెండు జెసిబిల సహాయంతో ఉదయం నుంచి రాత్రి వరకు షెడ్డులోవున్న పొట్టును తొలగించి మంటలను ఆర్పారు. కాగా గ్రామానికి సమీపంలో ఉండటంతో సమాచారం అందుకున్న కట్టంగూర్ గ్రామస్తులు పెద్దఎత్తున సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వీరేశం సందర్శన...పరామర్శ...

కాగా శుక్రవారం ఉదయం సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హుటాహుటీన చేరుకుని పరిస్థితి సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం నష్టాన్ని చూసి ఆ ప్రాంతమంతా పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి, ఆ కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వీరేశం వెంట మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివశంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి వీరస్వామి, మర్రి రాజరత్నం,ముక్కాముల శేఖర్, గుండు పరమేష్, తదితరులు ఉన్నారు.

### పంచనామా చేసిన మండల తహశీల్దార్...

కాగా కట్టంగూర్ మండలకేంద్రంలో విద్యుదాఘాతంతో దగ్ధమైన పొట్టు ఫ్యాక్టరీని కట్టంగూర్ మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ సందర్శించి జరిగిన నష్టాన్ని పరిశీలించి పంచనామా చేపట్టారు. ఈసందర్భంగా ఆయన వెంట మండల రెవెన్యూ అధికారి సిరిగిరి కుమార్‌రెడ్డి, ఇతర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# వికలాంగులకు ఆరు వేలపెన్షన్ వెంటనే విడుదల చేయాలి

**...గిద్దె రాజేష్**

***చింతపల్లి,6సెప్టెంబర్,ప్రభాతవార్త:***

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఆరు వేలు పెంచడమా,ముఖ్యమంత్రి పీఠంనుంచి గద్దె దిగడమో రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తక్షణమే వికలాంగులకు పెన్షన్ 6వేల రూపాయలకు పెంచాలని , ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విదంగా వారికి ఉచిత రవానా సౌకర్యం కల్పించాలని ,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం తరహాలో దళితబంధు పథకాన్ని ప్రతి ఒక్క వికలాంగునికి వర్తింప జేయాలని, గృహలక్ష్మి పథకంలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి ,వివాహంతో సంబందం లేకుండా ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన జిల్లాల కేంద్రాలలో వికలాంగుల హాస్టల్ ఏర్పాటు చేసి వికలాంగులకు, విద్యార్థులకు అండగా నిలబడాలని, కేంద్ర ప్రభుత్వం 2016లో తీసుకు వచ్చిన వికలాంగుల అట్రాసిటి పట్టం రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయాలని, తెలంగాణలో ఉన్న 33 జిల్లా కేంద్రాలో వారి అవసరాల నిమిత్తం వికలాంగుల భవనం నిర్మించా లని, అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు కళా శాలలు, వైద్యశాలల్లో వికలాంగులకు అనువుగా ర్యాంపులు నిర్మించాలని అన్నారు. వికలాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే 10లక్షల బహుమానం అందించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాదిరవుల నరేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట్ల ఈదయ్య,నక్క లక్ష్మయ్య, చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు వెంకన్న, గడ్డం వాసు,పగిళ్ల సైదులు, ఆకరపు మహేందర్, మహిళా నాయకురాలు నాది రావుల ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన దైద

**కట్టంగూర్, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త** మండలంలోని ఈదులూరుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మారబోయిన వెంకట్‌నారాయణ అస్వస్తతకు గురికావడంతో శుక్రవారం టిపిసిసి నాయకులు దైద రవీందర్ పరా మర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంకట్‌నారాయణను పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఈదులూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రయ్య, అంజయ్య, శంకర్, వెంకన్న, రంజిత్, గొలుసుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### బాధితులను పరామర్శించిన దైద...

మండలకేంద్రంలో విద్యుదాఘాతంతో దగ్ధమైన పొట్టు ఫ్యాక్టరీని శుక్రవారం టిపిసిసి నాయకులు దైద రవీందర్ సందర్శించారు. ఈసందర్భంగా యజమానులైన చెరుకు రమేష్, నాగరాజులను పరామర్శించి ఓదార్చారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి తదితరులు ఉన్నారు.



# భారత జవాన్లకు స్వాగతం పలికిన ప్రముఖులు



కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

టెరిటోరియల్ ఆర్మీ ప్లాటినం జూబ్లీ సంవత్సరాన్ని పురస్కరించుకుని, సియాచిన్ బేస్ క్యాంప్ నుండి భారతదేశంలోని దక్షిణ కొన అయిన ఇందిరా పాయింట్ వరకు ఒక మైలురాయి సైకిల్ యాత్ర ప్రారంభించిన భారత జవాన్లకు శుక్రవారం కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు భారత ఆర్మీ జవాన్లకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి సాగర్ రోడ్డులో గల బీసీ గురుకుల పాఠశాల వరకు ఆర్మీ జవాన్లు సైకిల్ యాత్ర నిర్వహించారు. అనంతరం గురుకుల బాలికల విద్యార్థినిలు ఆర్మీ జవాన్లకు ఘనంగా స్వాగతం పలికి బోకేలు అందించారు. టెరిటోరియల్ ఆర్మీ యొక్క ప్లాటినం జూబ్లీ సంవత్సరం 2024, ఇది 75 సంవత్సరాల పెంపకాన్ని పూర్తి చేస్తుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెరిటోరియల్ ఆర్మీ మొట్టమొదటిసారిగా సీయాచిన్ గ్లేసియల్ నుండి ఇందిరా పాయింట్ వరకు యాత్రను నిర్వహిస్తుంది. ఈ యాత్రను రెండు కాళ్లలో నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మెయిన్‌ల్యాండ్ లెగ్, ఐలాండ్ లెగ్ భూమి, గాలి, సముద్రం గుండా సుమారు 5,500కి.మీ దూరం ప్రయాణిచండం 21మంది సభ్యుల టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది బృందం జూలై 30, 2024న సియాచిన్ బేస్ క్యాంప్ నుండి ఫ్లాగ్ ఆఫ్ చేసి సైకిల్ యాత్ర ప్రారంభించి ఆగస్టు 2న లేహ్‌కు చేరుకుంది. తరువాత వారు జనరల్ ఆఫీసర్ కమాండింగ్, 72 సబ్ ఏరియాతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ బృందం భారతదేశం గుండా చెన్నైకి సైకిల్‌పై వెళ్లుతుంది. ఆపై అండమాన్, నికోబార్ దీవులకు వెళ్లి, దక్షిణం వైపు ఇందిరా పాయింట్‌కు కొనసాగుతుంది. సెయిలింగ్, స్కూబా డైవింగ్ కార్యకలాపాలను కూడా కలిగి ఉన్న ఈ యాత్ర జాతీయ సమైక్యత, పర్యావరణ స్పృహ భారత సైన్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందిరా పాయింట్ వద్ద నీటి అడుగున త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడంతో యాత్ర ముగుస్తుందన్నారు. అనంతరం ఈ యాత్ర కార్యక్రమాన్ని ఉద్దేశించి మేజర్ అభినబ్ సింగ్ రావత్, మేజర్ అభిత్‌సింగ్, సుబేదార్ దాస్‌లు మాట్లాడుతూ విద్యార్థులందరూ దేశ సేవ కోసం భారత సైన్యంలో చేరాలని, బాగా చదివి దేశం గర్వించదగ్గ పౌరులుగా మెలగాలని ప్రజలందరూ భారతదేశ రాజ్యాంగానికి లోబడి ఉండాలని సూచించారు. భారత జవాన్లకు ఘనంగా స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, స్థానిక పోలీసులకు, గురుకుల పాఠశాల విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మల్లీశ్వరీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, బద్దుపల్లి సైదులు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, హౌస్ ప్లానర్ షేక్ పయాజ్, సైక్లిస్ట్ రుత్విక్, ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు, జర్నలిస్టు మిత్రులు, పట్టణ ప్రజలు, హెల్పింగ్ హ్యాండ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అస్తమించిన ఉద్యమ కెరటం 'జిట్టా'

## -మృత్యువుతో పోరాడిఇ విడిచిన తుది శ్వాస-శోకసముద్రంలో భువనగిరి జిల్లా
## -అభిమానుల నడుమ అంత్యక్రియలు

భువనగిరి ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ కెరటం, భువనగిరి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉద్రూతలూగించి, విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని స్వరాష్ట్ర సాధన కోసం తనదైన శైలిలో పోరాటం సాగించిన జిట్టా బాలకృష్ణారెడ్డి నింగికెగిశారు. గత కొన్ని రోజులుగా ఆయన బ్రెయిన్ ఇన్స్‌పెక్షన్‌తో సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస





విడిచారు. అనారోగ్యంతో నెలరోజుల క్రితం సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో చేరిన జిట్టా.. నెలరోజులుగా మృత్యువుతో పోరాడి ఓడిన జిట్టా బాలకృష్ణ రెడ్డి, శుక్రవారం చనిపోవడంతో తెలంగాణ ఉద్యమకారులు శోకసముద్రంలో మునిగిపోయారు. భువనగిరి శివారులోని తన ఫామ్ హౌస్ వద్ద అంత్యక్రియలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. జిట్టా మరణ వార్త అనుచరులు, అభిమానులు శోక సంద్రంలో కన్నీరు మున్నీరుగా విలపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌తో కలిసి ఉద్యమంలో పాల్గొన్న జిట్టా బాలకృష్ణ రెడ్డి... ఉద్యమంలో మంచి పేరు తెచ్చుకున్నారు. జిట్టా రాజకీయాలు కలిసి రాకపోవడంతో కొంత మనోవేదనకు గురయ్యారు. నాలుగైదు సార్లు భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో జిట్టా బాలకృష్ణారెడ్డి పని చేశారు. ఇదిలా ఉండగా.. జిట్టా బాలకృష్ణారెడ్డి వార్త తెలుసుకుని భువనగిరి, ఆలేరు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు ఆవేదనకు లోనయ్యారు. తెలంగాణ ఉద్యమం మొదలైన నాటి నుంచి భువనగిరి కోటకు లైట్లు వేయడం, భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం, అన్ని గ్రామాల్లో యువతను తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం పోరాటంలో ఉత్సాపరచడం, గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం, సాగు, తాగునీటి కాలువల కోసం అనేక ఉద్యమ పోరాటాలు చేశారు. కాగా ఉద్యమాన్ని ఉద్రూతలూగించిన ఘనత. తెలంగాణ ఉద్యమకారుడిగా జిట్టా బాలకృష్ణారెడ్డికి మంచి పేరు ఉంది. కేసీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉండి ఉద్యమంలో కీలకంగా పని చేశారు. అయితే 2009లో పొత్తులో భాగంగా భువనగిరి టికెట్‌ను టీడీపీకీ కేటాయించారు. దీంతో ఆ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన జిట్టా రెండో స్థానంలో నిలిచారు. తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన జిట్టా వైఎస్సార్ మరణంతో ఆ పార్టీకి సైతం రాజీనామా చేశారు. 2014లో భువనగిరి అసెంబ్లీకి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. వైఎస్ఆర్సీపీలో కొంతకాలం పనిచేసిన జిట్టా.. యువ తెలంగాణ పార్టీని స్థాపించారు. 2018లో బీజేపీ బలపరిచిన అభ్యర్థిగా భువనగిరి నుంచి పోటీ చేసినప్పటికీ గెలుపు అందుకోలేకపోయారు. 2022లో బీజేపీలో చేరి పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెల్‌లో చేరారు. అక్కడి నుంచి జిట్టా బాలకృష్ణారెడ్డి మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో 2023 అక్టోబర్ 20న బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో సైతం ఆయన భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి తరపున ప్రచారంలో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం జరిగిన అంత్యక్రియల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అంత్యక్రియలల్లో జిట్టా బాలకృష్ణ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని పాడె మోసారు. పార్టీల తారతమ్యం లేకుండా ఉమ్మడి జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులతో పాటు కవులు, కళాకారులు, రచయితలు, తెలంగాణ ఉద్యమ రథసారథులతో పాటు జిల్లా నలుమూలల నుంచి తండోపతండాలుగా ప్రజలు తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు.

